

# కుటుంబ జీవితం

(విజయ రహస్యం)

## మౌలానా వహీదుద్దీన్ ఖాన్

## Explore our Digital Resources









**Goodword Quran App**
Download the free app and access the complete text and audio of the Quran in numerous languages


**Ebooks**
Inspire yourself with a range of free ebooks on peace and spirituality

**Audiobooks**
A range of free audiobooks to keep you inspired and motivated

## Books on Peace and Spirituality




**The Seeker's Guide**
Questions on God, Islam, peace, spirituality and wisdom.

**Discovering God**
Discover God and His attributes by reflecting on nature, universe and life's events.

**Leading A Spiritual Life**
The art of spirituality is to extract food for the soul from life's different circumstances.

بسم الله الرحمن الرحيم

# కుటుంబ జీవితం

## (విజయ రహస్యం)


*ఉర్దూ సంకలనం*

**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

*అనువాదం*

**ముహమ్మద్ అజీజుర్రహ్మాన్**


**Presented to**

.............................................................

.............................................................

**From..................................................**

**Date..................................................**


ఇస్లామీ కేంద్రం ప్రచురణలు

మక్తబా అర్రిసాల, న్యూఢిల్లీ

# ***THE SECRET OF A SUCCESSFUL FAMILY LIFE*** ***(Telugu)***

**By Maulana Wahiduddin Khan**

No prior permission is required from the
publisher for translation of this book and
publication of its translation into any language

**First published 2012**

Price : Rs.

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india

**Contact : 9394003049, 9573522690**

see our complete catalogue at

Wed : www.goodwordbooks.com
www.goodword.net

# విషయ సూచిక


1. ఆ ఎరుకే నిత్యానందం 04
2. సౌఖ్య సాధనం 05
3. స్త్రీ : జీవన సహధర్మచారిణి 07
4. అతి పెద్ద అనుగ్రహం 08
5. ఒక హదీసు 10
6. అది బాధ్యతేగాని, పెత్తనం కాదు 11
7. లైంగిక సమానత్వం 13
8. ఆలుమగలు కట్టుకునే అనురాగ గోపురం 14
9. ఇంటలక్చువల్ పార్ట్‌నర్ 16
10. తప్పును ఒప్పుకునే గుణం 18
11. పరస్పర నమ్మకం 19
12. లక్ష్య రహితమైన జీవితం 20
13. నిరాడంబరత : ఒక జీవన సూత్రం 22
14. భావుకత వర్సెస్ అహంభావం 23
15. ప్రకృతితో సహకరించటం 25
16. 30 సెకన్ల సూత్రం 26
17. వైఫల్యాన్ని సాఫల్యంగా మార్చే కళ 28
18. లైఫ్ మేనేజ్‌మెంట్ 29
19. ఎదురు చూసే విధానం 31
20. ఇల్లు : మనిషిని మానవునిగా మలిచే కర్మాగారం 33
21. విద్య – మహిళలు 35
22. బాహ్య సౌందర్యం – ఆత్మ సౌందర్యం 36
23. ప్రేమ వివాహాలు ఎందుకు ఫలించటం లేదు? 38
24. అది కాఠిన్యమా లేక పట్టుదలా? 39
25. గోరంత దానిని కొండంత చేయకండి 41
26. జోక్య రహిత విధానం 42
27. విజ్ఞత గల మహిళామణి 44
28. పుట్టింటి ఊహల్లో విహరించటమే పొరపాటు 45
29. అసహజమైన ఆకాంక్ష 46
30. పుట్టింటికి – మెట్టింటికీ మధ్య తేడా 48
31. ఓ గమనార్హ విషయం 50
32. తల్లి పాత్ర గాడి తప్పరాదు 51
33. పిల్లల ధార్మిక శిక్షణ 53
34. అతి గారాబం అసలుకే నష్టం 54
35. ఒక సంఘటన 55
36. సమ ఉజ్జీల మధ్య వివాహం 57
37. ఉమ్మడి కుటుంబం 59
38. అత్తా కోడళ్ళ సమస్య 60
39. స్త్రీ కీలక పాత్ర 61
40. ఒక భార్యా? బహు భార్యలా? 63

అపార కరుణామయుడు పరమ కృపాశీలుడు అల్లాహ్ పేరుతో

# 1. ఆ ఎరుకే నిత్యానందం

ఆలుమగల మధ్య అనురాగ బంధం గురించి దివ్య ఖుర్ఆన్‌లో ఇలా సెలవీయబడింది : "వారితో ఉత్తమ రీతిలో కాపురం చేయండి. ఒకవేళ వారు మీకు నచ్చకపోతే బహుశా ఏదో ఒక్క విషయం మూలంగా మీకు నచ్చకపోవచ్చు. కాని మీకు నచ్చని ఆ విషయంలోనే అల్లాహ్ అపారమైన మేలును పొందుపరిచాడేమో!" (అన్ నిసా : 19)

ఈ ఉపదేశం తన వాస్తవికత దృష్ట్యా భార్యాభర్తలిరువురికీ వర్తిస్తుంది. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే ఆదర్శకుటుంబ జీవితానికి, భార్యాభర్తల మధ్య అన్యోన్యతకు కావలసింది భర్తకు నచ్చిన భార్య దొరకటమో లేక భార్య మెచ్చిన భర్త లభించటమో కాదు.

ప్రకృతి శాసనం ప్రకారం ఇది సంభవం కూడా కాదు. నిజానికి కుటుంబ జీవనంలోని విజయ రహస్యమంతా ఆలుమగల మధ్య సఖ్యత, సర్దుబాటు (Adjustment) లోనే ఉంది – అందంలో కాదు. అయిష్టతలో 'ఇష్టాన్ని' అన్వేషించటంలోనే సాఫల్యం దాగి ఉంది.

సాధారణంగా ఆలుమగలిరువురూ ఒకే విధమయిన సమస్యను ఎదుర్కొంటూ ఉంటారు. తన లైఫ్ పార్ట్‌నర్ తన స్థాయికి తగినవాడు కాదని భార్య ఊహించుకుంటే, తన సహధర్మచారిణి తన అభిరుచికి తగినది కాదని భర్త ఊహించుకుంటూ ఉంటాడు. ఆ విధంగా తమకు ప్రాప్తమైన జీవితం పట్ల అసంతృప్తికి లోనై, మరో జీవిత నౌక కోసం గాలిస్తూ ఉంటారు. ఈ ధోరణి వాస్తవిక దృక్పథంతో కూడుకున్నది

కాదు. ఒకవేళ ఆ దంపతులిద్దరూ ఊహించుకుంటున్న జీవితం ప్రాప్తమైనా వారు సంతృప్తిచెందుతారా! అంటే అదీ జరిగే పని కాదు.

గుర్తుంచుకోండి! ఆహ్లాదకరమైన జీవితం మీ మనోమస్తిష్కాలలోనే ఉంది. మీ మనసు వెలుపల ఉన్న ఆనందదాయకమయిన జీవితానికి ఒక ఉనికి అన్నదే లేదు. కాబట్టి ఆలోచించే కళ (Art of Thinking)ను నేర్చుకోండి. ఆ తరువాత ప్రతి జీవితం మీ కొరకు మీరు మెచ్చిన జీవితం అవుతుంది – ఆహ్లాదకరమైన జీవితాన్ని మనిషి తనంతట తాను నిర్మించుకుంటాడు, వేరెవరో వచ్చి దానిని మీకు బహుమానంగా ఇవ్వబోరు.

## 2. సౌఖ్య సాధనం

దివ్య ఖుర్‌ఆన్‌లోని 30వ అధ్యాయంలో ఇలా ఉపదేశించ బడింది : "ఆయన మీ కోసం స్వయంగా మీలో నుండే మీ జంటలను సృజించాడు – మీరు వారి వద్ద సుఖం పొందటానికి!" (అర్ రూమ్ – 21). ఈ సూక్తిలో పేర్కొనబడిన 'సుఖం' అంటే భావం కేవలం దాంపత్య సుఖం మాత్రమే కాదు. అది అంతకన్నా విస్తృతమైనది – దీని భావం జీవన పాత్రను పోషించడానికి, జీవన రథాన్ని నడపటానికి ఒక ప్రశాంతమైన భాగస్వామిని పొందటం.

To find a Peaceful Partner fot
playing a greater role in life

ఈ ప్రపంచంలో ఏ గొప్ప కార్యమైనా సామూహిక కృషి వల్లనే సాధ్యమవుతుంది. ఒక్క మనిషి ఏ ఘనకార్యాన్నీ సాధించలేడు. ఈ సమావేశానికి తొట్టతొలి రూపం, సహజమైన రూపం వివాహం (నికాహ్). వివాహం ద్వారా ఒక పురుషుడు – ఒక స్త్రీ పరస్పరం ఏకమవుతారు. రెండు ప్రాణుల ఈ సమావేశం (కలయిక) అన్నిటికన్నా గొప్ప సమావేశం. ఉభయులకూ సుఖాన్ని, సంతృప్తినీ, ప్రశాంతతను ప్రసాదించి, జీవన రథాన్ని ముందుకు నడపటానికి ఒండొకరిని సహవాసులుగా ఉంచే ఏకైక, అపురూప సమావేశం అది!

వివాహం ద్వారా ఒక పురుషుడు – ఒక స్త్రీ మమేకమవటం ప్రపంచంలో నిర్మితమయ్యే అతి పెద్ద ఫ్యాక్టరీకి ప్రతిరూపం. దంపతు లిరువురూ గనక గ్రహించగలిగితే ఇది వారి పాలిట మహదానుగ్రహమే. తద్వారా వారు కలసి ఓ గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టగలరు. ప్రపంచంలోని మనుషుల ఓ పెద్ద కర్మాగారం చేయలేని పనిని వారిరువురూ చేయగలరు.

ప్రకృతి ప్రతి స్త్రీకీ – ప్రతి పురుషునికీ గొప్ప కార్యదక్షతను ప్రసాదించింది. తగిన సాధన చేసిన వారెవరయినాసరే తమ తమ కార్యక్షేత్రాలలో గొప్ప విజయాన్ని సాధించవచ్చు. దురదృష్టవశాత్తూ స్త్రీది పైచేయి అన్న భావనను పాశ్చాత్య జగతిగానీ, ప్రాచ్య జగతిగానీ ఇంతవరకు కనుగొనలేకపోయింది.

# 3. స్త్రీ : జీవన సహధర్మచారిణి

దివ్య ఖుర్ఆన్‌లోని రెండవ అధ్యాయంలో భార్యాభర్తల సంబంధంపై ఒక సూక్తి అవతరించింది. దాని అనువాదం ఇది : “మీ స్త్రీలు మీ పంట పొలాలు. కాబట్టి మీ పొలాల్లోకి మీరు కోరిన విధంగా రండి. మీ కోసం (సత్కర్మలను) ముందుకు పంపుకోండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. మీరు ఆయన్ని కలుసుకోవలసి ఉందన్న విషయాన్ని గ్రహించండి. విశ్వాసులకు శుభవార్తను వినిపించండి.” (అల్ బఖర - 223)

And do good before hand for themselves

(2-223)

ఈ సూక్తిలో ‘మీ కొరకు ముందుకు పంపుకోండి’ అనే వాక్యం ప్రధానాంశం. దీని ద్వారానే ఈ ఆయతు భావం తేలిగ్గా బోధపడుతుంది. వేరే మాటల్లో చెప్పాలంటే, భవిష్యత్తులో మీకు ఉపయోగపడే పనిని చేయాలన్నదే మీ ప్రధాన లక్ష్యమై ఉండాలి. అంటే ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మనిషి ఏ పని చేసినా, అది పరలోక జీవితంలో అతని విజయానికి దోహదకారి కాగలగాలి. మనిషి జీవిత లక్ష్యం అసలు ఇదే. ఈ జీవిత లక్ష్యాన్ని దృష్టియందుంచుకునే స్త్రీ సంగతిని అర్థం చేసుకోవాలి. దేవుడు స్త్రీని మీ సహాయకురాలిగా సృష్టించాడు. ఏ విధంగానయితే పంటపొలం రైతు లక్ష్య సాధనలో సహాయకారిణిగా ఉంటుందో ఆ విధంగానే సహధర్మచారిణి కూడా.

ఈ సూక్తి అవతరించిన కాలంలో మదీనాలో (మిగతా ప్రపంచంలో కూడా), మానవ జీవితంలో స్త్రీ స్థానం ఏమిటి? ఆమె పాత్ర ఏ పాటిది? అనేది చర్చనీయాంశంగా ఉండేది. ఈ వ్యవహారంలో

జనులు తమ పూర్వ మనస్తత్వం ప్రకారం రెండే రెండు విషయాలు అర్థం చేసుకునేవారు – (1) లైంగిక సుఖం పొందటం. (2) సంతానోత్పత్తి. అయితే దివ్య ఖుర్‌ఆన్ వారి ముందు మరో విషయాన్ని – మూడో అంశాన్ని – కూడా ఆవిష్కరించింది. అది మొదటి రెండింటికన్నా ముఖ్యమని నొక్కి చెప్పింది. అదేమంటే; స్త్రీ మీ జీవన నిర్మాణంలో మీ పాలిట ఒక సహాయకురాలు (Supporter) వంటిది. కాబట్టి మీరు మీ కొరకు ఈ ప్రకృతి ప్రసాదిత సహాయకురాలి సేవలు పొందాలి. మీ జీవన పరిపూర్తికై ఆమె ద్వారా లబ్ది పొందాలి. స్త్రీ గురించి అంతకన్నా తక్కువగా ఆలోచిస్తే అది పరిమితమయిన భావనే అవుతుంది. వివాహమనే బంధం ద్వారా ఒక స్త్రీ – ఒక పురుషుడు మమేకం అవటంలోని మర్మం ఒక్కటే – విస్తృతమయిన మానవతా నిర్మాణంలో ఇరువురూ తమ ఉమ్మడి పాత్రను పోషించటం!

## 4. అతిపెద్ద అనుగ్రహం

ఒక కథనం ప్రకారం ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా ప్రవచించారు : "ప్రపంచ సామగ్రిలో అన్నిటికన్నా ఉత్తమమైనది శీలవతి అయిన మహిళ." (సహీహ్ ముస్లిం, నసాయి). దీని భావం ఏమిటంటే ప్రతి స్త్రీ తన ప్రకృతి సంభావ్యతా సూచన (Potential) ప్రకారం ఒక పురుషుని పాలిట ఉత్తమ జీవన సామగ్రిగానే సృష్టించబడింది. అయితే ఈ అవకాశాన్ని నిజం (actual) చేసి చూపాల్సిన బాధ్యత పురుషునిది. ఖనిజం (Ore) ప్రకృతి ఇచ్చిన కానుక. అయితే దానిని ఉక్కుగా, స్టీల్‌గా మలచటం మనిషి పని. స్త్రీ వ్యవహారమూ ఇంతే.

స్త్రీ విలువను గుర్తించటం పురుషుని ప్రప్రథమ బాధ్యత. స్త్రీ లో

దాగి ఉన్న అమూల్యమైన ఆభరణాన్ని అతను పసిగట్టాలి. అతను ఆమెలోని ఆత్మ సౌందర్యాన్ని కనుగొనాలి. ప్రతి మగాడికీ 'ఆడది' రూపంలో ఒక అత్యుత్తమ ప్రాకృతిక అవకాశం దొరుకుతుంది. ఆ అవకాశాన్ని దొరకబుచ్చుకుని విజేతగా నిలవటమైనా, దానిని జారవిడుచుకుని పరాజయం పాలవటమైనా అతని చేతుల్లోనే ఉంది.

ఈ ప్రక్రియ ఇలా మొదలవుతుంది – ఏ మగాడికయినా ఒక ఆడది భార్య రూపంలో లభించినపుడు, అతడామెను దేవుడిచ్చిన కానుకగా భావించాలి. ఆమె దేవుడిచ్చిన కానుక, వరం అని అనుకున్నప్పుడు సహజంగానే అతనిలో సద్భావన జనిస్తుంది. దేవుని ఎంపిక సరైనదై ఉంటుందని అతనికి నమ్మకం కలుగుతుంది. ఇతరత్రా జీవన వ్యవహారాలలో దేవుని ఎంపిక, నిర్ధారణ సరైనదైనపుడు ఈ ఎంపిక కూడా ఖచ్చితంగా సరైనదై ఉంటుందని అతను తలపోస్తాడు. భర్తలో ఈ ఆలోచనా ధోరణి జనించగానే అతను భార్య విషయంలో వ్యవహరించే తీరు మారిపోతుంది. అది ప్రతి సంభావనను యదార్థ రూపంలో మలిచేదిగా ఉంటుంది. భార్య దేవుడిచ్చిన కానుక అన్న విషయం అర్థమవగానే, తన భార్య కోసం చేసే ప్రతి వ్యవహారం, ప్రతి త్యాగం తన పాలిట 'ఆరాధన' అవుతుందని అతను నమ్ముతాడు. తన భార్యను ఈ ప్రాపంచిక జీవితపు ఉత్తమ సామాగ్రిగా మలచటానికి ఎంతటి మూల్యం చెల్లించటానికయిగా అతను సిద్ధమవుతాడు.

ప్రతి మనిషీ తనకు ఉత్తమ ఇల్లాలు లభించాలని కోరుకుంటాడు. కాని ఉత్తమ ఇల్లాలు అంగడిలో దొరికే రెడీమేడ్ వస్తువు కాదుకదా! ఆమెను ఉత్తమ ఇల్లాలిగా తీర్చిదిద్దే పనిని భర్త స్వయంగా చేపట్టాలి. ఇందులో సఫలీకృతుడు కావటానికి భర్తలో రెండు సుగుణాలు అవసరం – ఒకటి : సహృదయత ; రెండు : సహనం.

## 5. ఒక హదీసు

ఆలుమగల అనుబంధానికి సంబంధించి ఒక సమగ్రమైన హదీసు ఉంది. హజ్రత్ అబూబకర్ (రజి) కథనం ప్రకారం మహనీయ ముహమ్మద్ (సఅసం) ఇలా ఉపదేశించారు : "విశ్వాసి అయిన ఏ భర్తా విశ్వాసురాలైన భార్యను ద్వేషించరాదు. భార్యలోని ఒక గుణం అతనికి నచ్చకపోతే, అతనికి నచ్చే మరో గుణం ఆమెలో ఉంటుంది."

(సహీహ్ ముస్లిం)

అసలు విషయం ఏమిటంటే ఏ స్త్రీ, పురుషునిలో కూడా సమస్త సుగుణాలు ఉండవు. ఇది ప్రకృతి వ్యవస్థ. ఒకరిలో ఒక సుగుణం ఉంటే అదే సుగుణం మరొకరిలో ఉండదు. సాధారణంగా కానవచ్చేదేమిటంటే – ఒక పురుషునిలోనయినా, ఒక స్త్రీలోనయినా – బాహ్య సౌందర్యం ఉన్నవారిలో ఆత్మ సౌందర్యం తక్కువగా ఉంటుంది. ఆత్మ సౌందర్యం పుష్కలంగా ఉన్నవారిలో బాహ్య సౌందర్యం తక్కువగా ఉంటుంది.

మనిషి నైజం ఎటువంటిదంటే, అతను ఎదుటి వారిలోని నకారాత్మక (Negative) కోణాన్ని భూతద్దంలో చూస్తాడు. వారిలోని సకారాత్మక (Possitive) కోణం అతని కంటికి తొందరగా కానరాదు. ఇదొక ముదనష్టపు స్వభావం. ఈ స్వభావం మూలంగానే బంధుత్వ సంబంధాలలో విచ్ఛిన్నత పొడసూపుతుంది. దీనికి బదులు నకారాత్మక దృష్టికోణాన్ని ఉపేక్షించి సకారాత్మక దృష్టికోణానికి ప్రాధాన్యతనిస్తే సంబంధాలు వాటంతటవే ఆహ్లాదకరంగా పరిణమిస్తాయి. అలా చేసినప్పుడు ప్రతి భర్తకూ అతని భార్య ఉత్తమ ఇల్లాలిగానే కానవస్తుంది. ప్రతి ఇల్లాలికీ ఆమె భర్త ఉత్తమ పతిగానే కానవస్తాడు.

దేవుడు ఏ స్త్రీనీ, ఏ పురుషుణ్ణీ అల్పులుగా పుట్టించలేదు. యదార్థానికి ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడూ సృష్టి ప్రక్రియ దృష్ట్యా తమదైన స్థానంలో పరిపూర్ణులై ఉంటారు. ఒకరిని అధికులుగా, మరొకరిని అధములుగా ఊహించుకోవటం మన అవగాహనా లోపం. ఈ యదార్థాన్ని గనక స్త్రీ పురుషులు అర్థం చేసుకుంటే చాలు - వారి జీవితం కృతజ్ఞతా పూర్వకమయిన జీవితంగా మారిపోతుంది. కృతఘ్నతా భావంగానీ, ఆత్మన్యూనతా భావం గానీ వారిలో ఉండకూడదు. వారు తమ జీవితాన్ని మరింత ఉత్తమంగా తీర్చిదిద్దుకోవడానికి యత్నిస్తూ ఉండాలి.

## 6. అది బాధ్యతేగాని, పెత్తనం కాదు

దివ్య ఖుర్‌ఆన్‌లోని నాల్గవ అధ్యాయంలో ఈ విధంగా ఉపదేశించబడింది : "పురుషులు స్త్రీలపై సంరక్షకులు (ఖవ్వామ్)." అంటే, వారు స్త్రీలపై పరిపాలకులు అని భావం కాదు. 'పరిపాలకుడు' అనే భావం రాగానే మిగతా వారు అతని క్రింద ఉన్న 'పాలితులు' అనే అర్థం స్ఫురిస్తుంది. కాని ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడిన 'ఖవ్వామ్'కు అర్థం ఇది కాదు. ఇక్కడ ఖవ్వామ్ అంటే అర్థం పర్యవేక్షకుడు, నిర్వహణా బాధ్యతను మోసేవాడు అని.

నేటి ఆధునిక యుగంలో బాస్ లేక బాసిజం (Bossism) అనే భావన చాలా ఫేమస్ అయిపోయింది. దీని ద్వారా 'ఖవ్వామ్'ను అవగాహన చేసుకోవచ్చు. ఖవ్వామ్ అంటే పురుషుడు కేవలం తన ఇంట్లో బాస్ (Boss) లా వ్యవహరిస్తాడు. ఒక కంపెనీలో లేదా ఒక

కార్యాలయంలో బాస్ నిర్వహించే పాత్రలాంటిదే యిది కూడా. ఈ 'బాస్' కంపెనీలో ఒక కార్యనిర్వాహక అవసరం అయి ఉంటాడు. అంతేగాని అతను కంపెనీకి సర్వాధికారి కాదు. 'బాస్ ఎప్పటికీ ఒప్పే' (Boss is always Right) అనంటారు. అంతమాత్రాన బాస్ ఇతరుల కన్నా అధికుడు అని భావం ఎంతమాత్రం కాదు. సంస్థలో ఒక వ్యక్తిని అథారిటీగా అంగీకరించనంత వరకూ ఆ సంస్థ విజయవంతంగా నడవదు. అందుకే ఈ నియమం అనుసరించబడుతుంది.

అలాగే ఇంట్లో కూడా ఒక సంస్థ ఉంది. ఈ సంస్థను విజయవంతంగా నడిపించటానికి ఒక సంస్థాగత అథారిటీ (Management Authority) అవసరం. ఖుర్ఆన్‌లో ఈ రకంగానే 'ఖవ్వామ్' అని అనబడింది. ఏ ఇంటి 'ఖవ్వామ్' అయినా ఆ కుంటుంబ సభ్యులందరి మధ్య ఒక 'డైరెక్టర్'లా ఉంటాడు. ఈ నియమాన్ని గనక ఒప్పుకోకపోతే ప్రతి ఇల్లూ అరాచకాని (Anarchy) కి, అవ్యవస్థకు ఆలవాలం అయిపోతుంది.

బాసిజం ఒక బాధ్యత. అది ఒండొకరిపై ఆధిక్యతకు నిదర్శనం కాదు. అలాగే 'ఖవ్వామియత్' కూడా ఒక బాధ్యతే. అది ఒకరింకొకరిపై చెలాయించే పెత్తనానికి తార్కాణం కాదు. అదొక నిర్వహణాపరమైన అవసరం, ఆధిక్యత (Superiority) తో కూడిన వ్యవహారం కానేకాదు. క్రియాత్మక ఆవశ్యకత, సూత్రప్రాయమైన ప్రాధాన్యతలోని వ్యత్యాసాన్ని పూర్తిగా అర్థం చేసుకోగలిగితే ఖవ్వామ్ మరియు ఖవ్వామియత్‌ల వ్యవహారాన్ని గ్రహించగలగటం సులువైపోతుంది.

## 7. లైంగిక సమానత్వం

ఢిల్లీలో జరిగిన ఒక సెమినార్‌లో నేను ఒక రిటైర్డ్ జడ్జ్‌ని కలుసుకోవటం జరిగింది. ఆయన ఇలా అన్నారు : "మౌలానా సాబ్! ఇస్లాంలో అన్నిటికన్నా బలహీనమయిన పాయింటు ఏమిటో మీకు తెలుసా!? ఇస్లాం ధర్మం లైంగిక సమానత్వాన్ని (Gender equality) ఒప్పుకోదు."

నేటి మనిషి కోసం ఈ రకమయిన భావన ఎన్నటికీ స్వీకార యోగ్యం కాజాలదు. నేటి ఆధునిక యుగం లైంగిక సమానతల యుగం. కాగా; ఇస్లాం లైంగిక అసమానతల (Gender inequality) గురించి మాట్లాడుతుంది.

నేటి యుగంలో ఎక్కడ విన్నా ఈ మాటే. కాని దీని వెనుక లోతైన ఆలోచన ఏదీ లేదు. యదార్థానికి దేనినయితే లైంగిక సమానత్వమని అంటున్నారో అది 'లైంగిక వ్యత్యాసానికి' సంబంధించిన విషయం. మన ఈ ప్రపంచమంతా ఈ 'వ్యత్యాస సూత్రం' పైనే నెలకొని ఉన్నది. స్త్రీ-పురుషుల వ్యవహారం ఎన్నటికీ ఈ సర్వసామాన్యమయిన సూత్రానికి అతీతం కాదు.

'వ్యత్యాసం' అనేది నకారాత్మక (Negative) విషయం కానే కాదు. 'వ్యత్యాసం' అనేది సంపూర్తిగా ఒక సకారాత్మక (Positive) విషయం. ఇది ఒక బండికి రెండు చక్రాల వంటిది. ఒక చక్రం రెండో చక్రం కన్నా భిన్నంగా, అసమానంగా ఉండదు. ఒక చక్రం మరో చక్రానికి పరిపూర్ణతను, సహకారాన్ని అందించే పాత్ర (Complementary Part)ను పోషిస్తుంది. ఆలుమగల వ్యవహారం కూడా ఇంతే. ప్రకృతి

స్త్రీ-పురుషుల మధ్య జీవపరమయిన, మానసికమయిన తేడాలను ఉంచింది. వారు ఒకరికొకరు మంచి జీవిత భాగస్వాములు అవటానికే ఈ తేడాలు! ఒండొకరికి సహాయకులుగా ఉండటానికి ఒండొకరిలోని వెలితిని పూరించడానికే ఈ తేడాలు!!

లైంగిక సమానత్వమనేది ఒక అసహజమయిన భావన. అది దంపతుల మధ్య లేనిపోని రాద్ధాంతాన్ని సృష్టిస్తుంది. దానికి ప్రతిగా లైంగిక వ్యత్యాసాల భావన ఒక సహజ భావన. అది దంపతుల మధ్య సహకార భావాన్ని సృజిస్తుంది. అది వారిరువురినీ రెండు చక్రాల మాదిరిగా కలిసి సంసార రథాన్ని ముందుకు నడిపించే ప్రేరణను ఇస్తుంది.

## 8. ఆలుమగలు కట్టుకునే అనురాగ గోపురం

ఒక స్త్రీ – ఒక పురుషుడు వివాహం (నికాహ్) ద్వారా పరస్పరం ఒక్కటైనపుడు – ఆ కలయిక – జగతిలో అన్నిటికన్నా అపురూపమయిన సంఘటన అవుతుంది. సువిశాల జగతిలో అసంఖ్యాకమయిన వస్తువులున్నాయి. జగతిలోని వస్తువుల్లో అత్యధికం జంటలు (Pair)గా ఉన్నాయి. కాని ఆలుమగల రూపంలో ఒక స్త్రీ – ఒక పురుషుని మధ్య గల సంపూర్ణ సమన్వయం, సహజీవన తత్వం (Complete Compatibility) మరే రెండు జంట వస్తువులలోనూ కానరాదు. ఒక ఆడది – ఒక మగవాడు జీవిత భాగస్వాములై ఒకరినొకరు కలుసుకున్నప్పుడు పకడ్బందీగా చేయబడిన ఒక పథకం ప్రకారం వారు ఒండొకరి కొరకు చేయబడ్డారనిపిస్తుంది.

దంపతుల మధ్య ఈ భావన సచేతనంగా ఉంటే వారు

ఒండొకరిని పొంది కృతజ్ఞతా భావంలో తాదాత్మ్యం చెందుతారు. వారు ఒకలాంటి పులకింతకు, అనుభూతి (Thrill)కి లోనై ఒకరింకొకరి కోసం మహదానుగ్రహంగా భావిస్తారు. ఈ థ్రిల్ ఎంత బలవత్తరమైనదంటే, అది ఎన్నటికీ వారిని విడదీయదు. తమకు ఈ లోకంలో అన్నింటికన్నా ప్రియమైన వస్తువు లభించినట్లే ఫీలై ఒకరినొకరు తెలుసుకుంటారు. ఒకరుగా మసలుకుంటారు. కడదాకా కనువిందు చేసుకుంటూ ఉంటారు. కడదాకా సకారాత్మక ఊహల్లోనే ఊపిరి పీలుస్తుంటారు.

లోకంలో కేవలం ఆడవాళ్ళే ఉంటే...! అక్కడ మగవాళ్ళు లేకుంటే...! అలాగే ఒకవేళ మగవాళ్ళు మాత్రమే ఉండి, ఆడవాళ్ళు అస్సలు లేకుంటే...!! అటువంటి లోకంలో జీవనం అనేది ఉన్నా లేకున్నట్లే! ఆ జీవితంలో సంతోషం అనేదే ఉండదు. ఈ ప్రపంచంలో ఎటు చూసినా ఒక విధమైన వెలితి కానవస్తుంటుంది. అది ఎన్నటికీ పూరించలేనిది. కేవలం మగవాళ్ళ లోకం కూడా అర్థరహితమైనదే. కేవలం ఆడవాళ్ళ లోకం కూడా నిరర్థకమైనదే. అందుకే ప్రస్తుత మన ప్రపంచం అర్థవంతమయిన ప్రపంచం. ఎందుకంటే ఇక్కడ పురుషులతో పాటు స్త్రీలు కూడా ఉన్నారు.

స్త్రీ పురుషులు గనక ఈ యదార్థంపై యోచన చేస్తే వారికి ఒక వింత అనుభూతి కలుగుతుంది. ఒక శాస్త్రవేత్త ఓ కొంగ్రొత్త వస్తువును ఆవిష్కరించినపుడు అతనికి కలిగే ఆనందం కన్నా ఎక్కువ ఆనందం అది! అప్పుడు ఆ దంపతులకు ఒక సత్యం తెలిసివస్తుంది – తాము ఒండొకరిపై పొద్దస్తమానం చేసుకునే ఆరోపణలూ, అలుగుళ్ళూ

నిరర్థకమైనవని! యదార్థమేమిటంటే స్త్రీ – పురుషులు ఒక అపురూపమైన సృష్టి. ఈ సృష్టి శ్రేష్ఠులిరువురినీ మమేకం చేసి, వారి జీవితానికి ఒక అర్థాన్ని, సార్థకతను చేకూర్చేదే వివాహం బంధం. విశ్వంలో దీనికన్నా గొప్ప సంఘటను, విశేషం మరేదీ లేదు.

## 9. ఇంటలక్చువల్ పార్ట్‌నర్

మనిషి పుట్టినపుడు ఖనిజం మాదిరిగానో, ముడి ఇనుము (Ore) మాదిరిగానో ఉంటాడు. అతడు ప్రకృతి తరఫున ప్రసాదించబడిన మనిషి. ఆ తరువాతి పనంతా మనిషి స్వయంగా చేయవలసి ఉంటుంది. ప్రకృతి ముడి ఇనుమునే అందజేస్తుంది. దరిమిలా దానిని స్టీల్‌గా మార్చటమో, యంత్రాన్ని తయారు చేయటమో మనిషి పని.

స్వయం నిర్మితమయిన ఈ ప్రక్రియలో అన్నిటికన్నా ఎక్కువ ప్రాముఖ్యం మేధా వికాసాని (Intellectual development)కి ఉంటుంది. మనిషి తన వ్యక్తిత్వాన్ని ఇనుమడింపజేసుకోవటానికి అన్నిటికన్నా అధికంగా తన బుద్ధి కుశలత పెంపొందించుకోవటం పట్ల శ్రద్ధ వహించవలసి ఉంటుంది. అతను తనలోని చైతన్యాన్ని మేల్కొల్పి తన మేధో శక్తిని పరిపక్వతకు చేర్చుకోవాలి.

ఈ ప్రక్రియలో మూడు విషయాలు చాలా అవసరం – (1) అధ్యయనం (2) అవలోకనం (3) సాటి మనుషులతో భావాల (అభిప్రాయాల) మార్పిడి (Intellectual Exchange). అధ్యయనానికి

అతి పెద్ద సాధనం పుస్తకాలు. అవలోకనానికి అన్నిటికన్నా గొప్ప సాధనం ప్రాకృతిక జగతి. ఇకపోతే, భావాలు భావనల మార్పిడి కొరకు మనిషి నిరంతరం ఇతరుల నుండి నేర్చుకునే స్వభావాన్ని పుణికిపుచ్చుకోవాలి. అతను ప్రతి ఒక్కరి నుండీ నేర్చుకునే ప్రక్రియ (Learning Process) ను కొనసాగించాలి.

నేర్చుకునే ప్రక్రియలో ప్రతి వ్యక్తికీ అతని భార్య, ప్రతి భార్యకూ ఆమె భర్త కుశలమైన భాగస్వామి (Intellectual Partner) లాంటివారు. దంపతులైన దృష్ట్యా ఇది వారికి లభించిన గొప్ప అవకాశం. దాంపత్య జీవితం రూపంలో ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడూ తమ కొరకు ఓ తెలివైన భాగస్వామిని పొందుతారు. తద్వారా వారు తమ మేధస్సును వికసింపజేసుకునే ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తుంటారు.

మేధో వికాసం (Intellectual development) ప్రతి స్త్రీ పురుషులకు ఓ అనివార్య అవసరం. వారు దాంపత్య జీవితం రూపంలో ఓ అపురూపమైన, తెలివైన జీవిత భాగస్వామిని పొందుతారు. ఆ భాగస్వామి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. మేధా క్రమ వికాసానికి సంబంధించిన ఈ ప్రక్రియను విజయవంతంగా కొనసాగించటానికి ఒకే ఒక్క షరతు – వారిద్దరూ ఈ క్రమ వికాస ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి. దానికి వారు ప్రథమ ప్రాధాన్యతను ఇచ్చి తమ దైనందిన జీవితంలో ఒక అంశంగా చేర్చుకోవాలి.

## 10. తప్పును ఒప్పుకునే గుణం

వివాహానంతరం ఒక స్త్రీ – ఒక పురుషుడు కలిసి జీవించటం సాధారణ విషయం కాదు. రెండు విభిన్న (Different) వ్యక్తిత్వాల కలయిక అది! వారిలో ప్రతి ఒక్కరూ రెండో వారికి భిన్నంగా ఉంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ మిస్ కండీషన్డ్‌గా, పురుషుడు మిస్టర్ కండీషన్డ్‌గా ఉంటారు.

ఒక పురుషుడు లేదా ఒక స్త్రీ తాము పుట్టిన వాతావరణాన్ని బట్టి వారి కండీషనింగ్ మొదలవుతుంది. ఇది ప్రకృతిపరమైన యదార్థం. గృహ వాతావరణం, బయటి వాతావరణాన్ని బట్టి వారిలో ప్రతి ఒక్కరి మైండ్ సెటప్ ఉంటుంది. పరిస్థితుల ప్రభావం వారి ఆలోచనలపై ఎంత బలంగా ఉంటుందంటే ప్రతి ఒక్కరూ తాము చెప్పేదే వేదమనుకుంటారు. తాము చెప్పిందే కరెక్టు, ఇతరులు చెప్పింది తప్పు అనుకుంటారు. వాతావరణ జనితమయిన ఈ ఆలోచనాసరళినే 'కండీషనింగ్' అంటారు. ఏ ఒక్కరూ ఈ పరిస్థితికి అతీతులు కారు.

ఇలాంటి పరిస్థితిలోనే ఒక స్త్రీ – ఒక పురుషుడు పరస్పరం ఏకమవుతారు. వారు ఒండొకరి కొరకు ఒక సమస్యగా పరిణమిస్తారు. స్త్రీకి తానున్న పరిస్థితుల దృష్ట్యా ఒక వస్తువు ఆకుపచ్చగా కనిపిస్తుంది. పురుషుడికి తన పరిస్థితుల ప్రభావం వల్ల అది మరో రంగులో కానవస్తుంది. ఈ 'తేడా' వల్ల వారు పరస్పరం విభేదించుకుంటారు. ఈ విభేదాలే రాను రాను కాపురంలో కలతలు సృష్టిస్తాయి.

ఈ సమస్యకు ఏకైక పరిష్కారం 'డీ కండీషనింగ్' ; డీ కండీషనింగ్ కోసం దంపతులిద్దరూ మనసు విప్పి మాట్లాడుకోవాలి. విశాల

హృదయంతో విషయాన్ని అవలోకనం చేయాలి. పరస్పరం మేధో మార్పిడి జరపాలి. దాంతోపాటే వారిరువురూ 'ఒప్పుకోలు' స్వభావాన్ని అలవర్చుకోవాలి. అంటే వాస్తవం తెలిసివచ్చాక దానిని మనస్ఫూర్తిగా ఒప్పుకోవాలి. 'ఈ విషయంలో నాదే తప్పు' అని చెప్పాలి.

I was wrong

తన తప్పును హృదయపూర్వకంగా అంగీకరించటమే సమస్యకు సర్వోత్తమ పరిష్కారం.

## 11. పరస్పర నమ్మకం

ఇద్దరు వ్యక్తులు కలిసి పని చేస్తున్నప్పుడు వారందులో సఫలీకృతులు కావటానికి వారిద్దరి మధ్య సదవగాహన అవసరం. అంతకన్నా ఎక్కువగా పరస్పర నమ్మకం అవసరం. వారు ఒండొకరిని పూర్తిగా నమ్మాలి. వారిరువురి మధ్య అంతరాల అగాధాలు ఏర్పడకూడదు. నమ్మకపు ఈ సూత్రం భార్యాభర్తల మధ్య అయితే మరీ అవసరం. ఇది లేకుండా ఏ నిలయమూ శ్రీనిలయమై నిలువదు.

అదేమిటో గాని ఈ పరస్పర నమ్మకమే ఆలుమగల మధ్య కొరవడుతుంటుంది. వారిద్దరి మధ్య ఒక అనిర్వచనీయమైన అపనమ్మకపు అచ్ఛాదన ఏర్పడి ఉంటుంది. అవాంఛనీయమైన ఈ పరిస్థితికి ఆలుమగలిద్దరూ బాధ్యులే. భార్యలోని లోపం ఏమిటంటే, వివాహానంతరం ఆమె తన మనస్తత్వాన్ని మెట్టింటి పరిస్థితులతో సమరసం చేసుకోదు. ఆమె ఎంతసేపటికీ తన పుట్టింటినే తన ఇల్లుగా భావిస్తూ ఉంటుంది. ఆమె ధోరణి ద్వారా పదే పదే ఆ విషయం వ్యక్తమవుతూ ఉంటుంది. నా ఇంట్లో ఇలా ఉండేది కాదనో, మా

ఇంటివారైతే ఇలా చేసేవారనో అంటూ ఉంటుంది. ఈ ధోరణి సహజంగానే మగవాణ్ణి (భర్తను) బాధిస్తుంది. తనకూ – ఇల్లాలికీ మధ్య ఏదో అగాధం ఉందన్న భావన భర్త మదిలో నాటుకుపోతుంది.

రెండో వైపు భర్తలో కూడా సాధారణంగా ఒక బలహీనత ఉంటుంది. అది వారిరువురి మధ్య బలపడవలసిన అన్యోన్నతను దెబ్బతీస్తూ ఉంటుంది. ఇంతకీ ఆ బలహీనత ఏమిటంటే ప్రతి మగవాడూ తన మస్తిష్కంలో ఓ కాల్పనిక మగువకు చోటు కల్పించి ఉంటాడు. అతని ఊహాజగత్తులో ఆ మగువ పదే పదే తళుక్కున మెరుస్తూ ఉంటుంది. ఈ కారణంగా అతను ఇల్లాలిపట్ల శ్రద్ధాసక్తుల్ని తగు రీతిలో కనబరచడు. లేదా ఇల్లాలిని అనవసరంగా అనుమానిస్తాడు.

దంపతుల మధ్య పరస్పర నమ్మకం చెక్కు చెదరకుండా ఉండటానికి వారిరువురూ తమ స్వీయ సంస్కరణకు ఉపక్రమించాలి. వారు అన్నిటికన్నా ముందు ఈ భ్రాంతి (Obsession) నుండి బయటపడాలి. వారు తమ ఊహాజగత్తులో విహరించే బదులు క్రియాత్మక పరిస్థితుల కనుగుణంగా తమ ఆలోచనలను మలచుకోవాలి. వారిలా చేసినపుడు పరస్పర నమ్మకం దానంతటదే ఏర్పడుతుంది.

## 12. లక్ష్యరహితమైన జీవితం

ఒక ప్రయాణ సందర్భంగా నేను ఒక ముస్లిం ఫ్యామిలీని కలుసుకోవటం జరిగింది. వారు విద్యావంతులు, సంస్కారవంతులు కూడా. విశాలమైన ఇల్లు వారిది. కాని ఆ ఇంట్లో ఉండేది వారిద్దరే. తీర్చిదిద్దినట్లున్న ఆ ఇంట్లో ఆ వృద్ధ దంపతుల జీవితం ఉదాసీనంగా

ఉంది. మాటల మధ్యలో తెలిసింది వారికొక అబ్బాయి, అమ్మాయి ఉన్నారని. వారిద్దరికీ వారు ఉన్నత చదువులు చదివించారు. డిగ్రీలు పుచ్చుకొన్నాక వారిద్దరూ విదేశాలకు వెళ్ళిపోయారు. బహుశా విదేశీ పౌరసత్వం కూడా లభించింది. ఏమిటి, మీకు పిల్లలు జ్ఞప్తికి రారా!? అని ఆ యమ్మను అడిగాను. 'ఎందుకు రారు? వారెక్కడ ఉన్నా సంతోషంగా ఉంటే చాలని భావించి సంతోషిస్తుంటాం' అని చెప్పిందామె నిర్వేదంగా!

ఇలాంటి వృద్ధ దంపతులు లోకంలో చాలామందే ఉన్నారు. వారెంతో ఆశతో పిల్లలను పెద్ద చదువులు చదివించారు. కాని పిల్లలు చదువులు పూర్తి కాగానే రెక్కలొచ్చి ఎగిరిపోయారు. ఇప్పుడు ఆ ముసలి తల్లిదండ్రులు వైభవోపేతమయిన తమ ఇండ్లలో బ్రతుకు బండిని ఈడుస్తూ గడుపుతున్నారు. ఇప్పుడు వారి వద్ద గత స్మృతులు తప్ప మరేమీ లేవు. సాధారణంగా శ్రీమంతులకు ఈ పరిస్థితి ఎదురవుతూ ఉంటుంది. వారు డబ్బు సంపాదించి తమ కోసం ఓ అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నారని పైకి అనిపిస్తుంది. కాని తొందరగానే వారి ఆశాజ్యోతి ఆరిపోతుంది. ఎందుకంటే వారు తమ జీవితాశయాన్ని అసలు తెలుసుకోలేదు. తమ పిల్లలను అల్లారు ముద్దుగా పెంచి, వారిని సంతోషపరచడమే ముఖ్యాశయంగా భావించారు. పిల్లలు తమను విడిచిపెట్టి వెళ్ళిపోయేసరికి వారి ముందు ఏ లక్ష్యమూ లేకుండా పోయింది.

మనిషి జీవన లక్ష్యం అతని స్వయంతో ముడిపడి ఉండాలి. ఎవరున్నా లేకున్నా అతనికెలాంటి వ్యత్యాసం ఏర్పడకూడదు. ఒక పురుషుడు – ఒక స్త్రీ వివాహమనే బంధంలో ఇమిడి తమకోసం ఓ

లోకాన్ని నిర్మించుకునేందుకు యోగ్యులవుతారు. కాని నిజమయిన ప్రేమానురాగాలకు బదులు వారు తమ పిల్లలనే తమ ఆశలకు అభిలాషలకు కేంద్రబిందువుగా చేసుకుంటారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పటం తల్లిదండ్రుల బాధ్యతేగాని, అది వారి జీవితాశయం కాదు, కారాదు. తల్లిదండ్రులకు ఈ విషయం అర్థమైననాడు వారు తమ జీవితాన్ని ప్రణాళికా బద్ధంగా గడుపుతారు. తత్ఫలితంగా వారికి నిరాశా నిస్పృహలు ఎదురవవు.

## 13. నిరాడంబరత : ఒక జీవన సూత్రం

నా అనుభవంలోనికి వచ్చిన దాని ప్రకారం దాదాపు తల్లిదండ్రులంతా 'నిరాడంబరత'ను ఓ జీవన సూత్రంగా భావించరు. ఏదేని విషయంలో గత్యంతరంలేక వారు నిరాడంబరంగా వ్యవహరిస్తారే తప్ప, స్వచ్ఛందంగా వారు సాదాసీదా పద్ధతిని అవలంభించరు. తల్లిదండ్రుల ఈ స్వభావం తమ పిల్లలకు కూడా అబ్బుతుంది. వారి పిల్లలు కూడా నిరాడంబరతను ఒక జీవన సూత్రంగా కనుగొనరు. దరిమిలా వారు జీవితాంతం దాని భారీ మూల్యాన్ని చెల్లిస్తూ ఉంటారు.

నిరాడంబరత (Simplicity) అంటే ఏమిటి? మనిషి తన జీవితాశయాన్ని తెలుసుకోవడమే అసలు నిరాడంబరత అంటే. ఈ ఆశయానికి అతను తన జీవితంలో ప్రథమ (Primary) ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది తప్ప మిగిలిన వాటన్నింటినీ ద్వితీయ (Secondary) స్థానంలో ఉంచాలి.

జీవితంలో ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే అతను తన వ్యక్తిత్వ నిర్మాణం పట్ల శ్రద్ధ వహించటం

సృష్టికర్త తరఫున ప్రతి స్త్రీకి, ప్రతి పురుషునికీ ఉజ్వలమైన అవకాశాలు (Potentials) కల్పించబడ్డాయి. అయితే వాటిని సద్వినియోగం చేసుకుంటూ, వాటిని నిజం (Actual) చేసి చూపటం మనిషి బాధ్యత. అవకాశాలు ఇవ్వటం సృష్టికర్త పని. వాటిని దొరకబుచ్చుకుని నిజం చేసి చూపాల్సిన పని ఎప్పటికీ మనిషిదే.

ఈ విషయంలో ప్రతి స్త్రీ పురుషుని ప్రథమ కర్తవ్యం ఏమిటంటే వారు తమలోని సంభావ్యమయిన అవకాశాలను పసిగట్టాలి. ఆ తరువాత వారు తమ ఆశయబద్ధమైన పునాదులపై తమ జీవన ప్రణాళికను రూపొందించుకోవాలి. వారు అధ్యయనం, అనుశీలన, అనుభవాల ద్వారా తమ ఆలోచనను మలచుకోవాలి. టైమ్ మేనేజ్‌మెంట్ (Time Management) అనబడే విద్యను నేర్చుకోవాలి. తమ శక్తి సాధనాలన్నింటినీ ఆశయప్రాప్తికై వెచ్చించాలి.

ఆశయబద్ధమైన జీవితం ఓ జీవన విధానం. ఈ జీవన విధానాన్ని విజయవంతంగా అవలంబించేందుకు నిరాడంబరత అవశ్యం. నిరాడంబర జీవి అన్నిరకాల నష్టాల నుండి సురక్షితంగా ఉంటాడు. ముఖ్యంగా అతని డబ్బు, అతని శక్తియుక్తులు అనవసరమయిన – వృధా – విషయాలలో వెచ్చించబడవు. ఈ విషయంలో అలసత్వం పనికిరాదు. అలసత్వం ప్రతి ఒక్కరి పాలిట ప్రమాదకరమే.

## 14. భావుకత వర్సెస్ అహంభావం

ఒక స్త్రీ – ఒక పురుషుడు వివాహబంధం ద్వారా ఒకటైనపుడు పరస్పర విరుద్ధమయిన ఇరువురు వ్యక్తిత్వాల కలయిక జరుగుతుంది. స్త్రీ పుట్టుక రీత్యా భావుకురాలై (Emotional) ఉంటుంది. పురుషుడు

జన్మతః అహంభావి (Egoist) అయి ఉంటాడు. ఈ రెండు విషయాలూ సహజమైనవే. ఇవి రెండూ ప్రతి స్త్రీ పురుషుని వ్యక్తిత్వంలో అంతర్లీనమై ఉంటాయి. దీనికి ఎవరూ అతీతులు కారు.

అయితే ఈ రెండు గుణాలలో కూడా సకారాత్మకమైన, నకారాత్మకమైన రెండు కోణాలున్నాయి. ఒకవేళ ఈ గుణాలను గనక సకారాత్మక కోణంలో వినియోగపరిస్తే అవి మానవత పాలిట శ్రేయోదాయకం అవుతాయి. నకారాత్మక కోణంలో వెచ్చిస్తే మానవత పాలిట అవి హానికరంగా పరిణమిస్తాయి.

అహంభావం (Ego) లోని సకారాత్మక కోణం ఏమిటంటే, దీని మూలంగా మనిషి తన ఆశయం పట్ల, లక్ష్యం పట్ల నిబద్ధత కలిగి ఉంటాడు. మనిషిలో పౌరుషం, ఆత్మాభిమానం లేకుంటే అతను వట్టి మైనపు ముద్దగా, శుంఠగా తయారవుతాడు. స్థిర సంకల్పంతో అతను ఏ పనీ చేయలేడు. ఒక అహంభావంలోని నకారాత్మక కోణం ఏమిటంటే, అది మనిషిలో పొగరును, గర్వాన్ని పెంచి పోషిస్తుంది. అందుకే మనిషి తనలోని అహంభావాన్ని నియంత్రణలో ఉంచాలి. అదుపు తప్పి అరిష్టంగా పరిణమించనీయరాదు. అదుపు తప్పిందంటే అది మనిషిని విచ్ఛిన్నకారిగా తయారుచేస్తుంది.

అలాగే స్త్రీ పుట్టుకతోనే భావుకురాలై (Emotional) ఉంటుంది. దీనికి పాజిటివ్, నెగిటివ్ కోణాలున్నాయి. పాజిటివ్ కోణం ఏమిటంటే భావుకత మూలంగా స్త్రీలో మమతానురాగాలు మెండుగా ఉంటాయి. అనురాగశీలిగా, మూర్తీభవించిన మృదుత్వంగా ఆమె ముందుకు

వస్తుంది. నిశ్చయంగా స్త్రీలోని ఈ గుణం శ్లాఘించదగినది. భావుకతలోని నెగిటివ్ కోణం ఏమిటంటే స్త్రీలో మంకుతనం ఉంటుంది. ఎన్నో వ్యవహారాలలో ఆమె మొండిగా వ్యవహరిస్తుంది. తన పంతమే నెగ్గాలంటుంది. స్త్రీలోని ఈ నెగిటివ్ కోణం ఆధిపత్యం వహించినపుడు ఆమెలోని ప్రకృతి గుణం తన పాజిటివ్ ప్రయోజనాన్ని కోల్పోతుంది.

అందుకే – భార్యాభర్తలిరువురూ తమ సహజసిద్ధమైన స్వభావాన్ని గుర్తెరగాలి. తమ ప్రకృతి గుణం పాజిటివ్ పరిధిలో ఉండేలా జాగ్రత్త వహించాలి. అది నెగిటివ్ దిశలో పోకుండా చూసుకోవాలి. ఈ క్రమబద్ధీకరణలోనే వారి జీవన రహస్యం దాగి ఉంది.

## 15. ప్రకృతిలో సహకరించటం

"నేను ఇంటికి వెళ్ళినప్పుడల్లా మా ఆవిడ ఏదో ఒక కరకు మాట అనేస్తుంది. నాకు కోసం వస్తుంది. దాంతో నేనూ ఏదో ఒకటి అంటాను. అంతే మా ఇద్దరి మధ్య గొడవ మొదలు. ఇలాంటి గొడవలు మా ఇంట్లో మామూలే. ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి?" అంటూ ఒక వ్యక్తి నాతో తన గోడు వినిపించుకున్నాడు.

'ఈ సమస్యకు పరిష్కారం ఒక్కటే. నీవు ఓపిక పట్టడం' అన్నాను నేను. అంటే నీ శ్రీమతి నీకు వ్యతిరేకంగా ఏమన్నాసరే నీవు జవాబు ఇవ్వకూడదు. నీవు నిశ్శబ్దంగా ఉండిపోవాలి. 'ఎందుకనీ? నేనే ఎందుకు మౌనం వహించాలి? ఆ విషయం ఆవిడగారికి మాత్రం వర్తించదా? ఇది న్యాయం కాదు కదా!' అన్నాడా వ్యక్తి.

'నాయనా! ఇది న్యాయాన్యాయాల వ్యవహారం కాదు. ఇది సమస్యకు క్రియాత్మక పరిష్కారం' అన్నాను. ఎందుకంటే స్త్రీ పుట్టుక రీత్యా భావుకురాలై (Emotional) ఉంటుంది. ఏ సంఘటన ఎదురయినా దాన్ని ఆమె తీవ్రంగానే తీసుకుంటుంది. తన భావోద్రేకాలను వెళ్లగ్రక్కేందుకు ఆమెకు ఎవరయినా దొరకాలి. ఇది స్త్రీలోని సహజ అవసరం. అలాంటి సమయంలో ఆమె తన మనోభావాలు వ్యక్తపరచుకోవటానికి అతి సన్నిహిత వ్యక్తి కట్టుకున్న మొగుడే. మనసులో ఉన్నదంతా వెళ్లగ్రక్కగానే ఆమె నార్మల్ స్థితికి వచ్చేస్తుంది.

అలాంటి సమయంలో మగడు దానిని ఒక 'అహం' (Ego)గా భావించకుండా సహకార భావం (Co-operation) తో వ్యవహరించాలి. అలాంటి సమయంలో భర్త గనక ఉపేక్షిస్తే ఒక విధంగా అతను సహకార ధోరణిని అవలంబించినట్లే. అతను కేవలం తన భార్యతోనే కాదు, ప్రకృతితో కూడా అతను సహకరించినట్లే అవుతుంది. ప్రకృతి శాసనానుసారం స్త్రీ తనలో ఉన్న అక్కసును వెళ్ళగ్రక్కేస్తుంది. కాబట్టి అలాంటి క్షణాలలో భర్త గనక సహకార భావాన్ని ప్రదర్శిస్తే అది అతని పాలిట ఆరాధన (ఇబాదత్) కూడా అవుతుంది. ఎందుకంటే అతను ప్రకృతి నియమించిన వ్యవస్థతో రాజీపడ్డాడు. అతని ఈ సద్వ్యవహారానికి గాను దైవసన్నిధిలో బహుమానం తప్పక లభిస్తుంది.

## 16. 30 సెకన్ల సూత్రం

మగవాడు సహజంగా అహంభావి అయి ఉంటాడు. ఆడది స్వతహాగా భావుకత కలిగి ఉంటుంది. ఈ వ్యత్యాసం మూలంగా తరచూ ఆలుమగల మధ్య గొడవలు జరుగుతుంటాయి. ఇరువురి మధ్య గల

ఈ వ్యత్యాసాన్ని రూపుమాపటం అసంభవం. ఈ సమస్యకు ఒకే ఒక్క పరిష్కారం ఉంది – అదేమంటే పురుషాహంకారం పెట్రేగినపుడు స్త్రీ మౌనం వహించాలి. స్త్రీలోని భావోద్రేకాలు పరాకాష్ఠకు చేరుకున్నప్పుడు పురుషుడు ప్రశాంతంగా ఉండిపోవాలి. ఇరువురిలో ఏ ఒక్కరూ ప్రతిస్పందించకూడదు. ఇది మినహా ఈ సమస్యకు మరో పరిష్కారం లేనేలేదు.

ప్రతి నకారాత్మక భావం – ఉదాహరణకు : కోపం ఎటువంటి దంటే అది ప్రజ్వరిల్లినపుడు, మొదట్లో అది అదుపులోనే ఉంటుంది. అది అదుపు తప్పి పోవాలంటే దాన్ని వెనక నుంచి ముందుకు త్రోసే (Boost) వారు ఉండాలి. ఇలా ముందుకు త్రోసేవాడు మనిషే అయి ఉంటాడు. మనిషి గనక తన తరపున రెచ్చగొట్టకపోతే ప్రతి నకారాత్మక భావం కాస్సేపటికే తుస్సుమంటుంది. నెగటివ్ భావం గురించి ప్రకృతి శాసనం ఏమిటంటే, అది పుట్టిన కొన్ని క్షణాల వరకే పైగి ఎగుస్తుంది. ఆ తరువాత దాన్ని ఎత్తేవారు దొరక్కపోతే కొన్ని క్షణాల్లోనే ఎగిసి క్రిందికి 'పడిపోతుంది'. ఇది దాని సహజ పరిణామం.

భార్యాభర్తలిరువురూ ఈ ప్రకృతి శాసనాన్ని అర్ధం చేసుకోవాలి. దీనినే మేము ఫార్ములా ఆఫ్ 30 సెకండ్స్ (Formula of 30 seconds) అని నామకరణం చేశాము. ప్రకృతి యొక్క ఈ శాసనాన్ని గ్రహించడమే వైవాహిక జీవితపు విజయ రహస్యం. ఈ ప్రకృతి చట్టాన్ని తెలుసుకున్న ఆలుమగల కాపురంలో ఎలాంటి కలతలు ఉండవు. వారి జీవిత నౌక ఆటుపోట్లకు గురవదు. వారి జీవన యాత్రలో ఎన్నడూ సంక్షోభం (Crisis) రాదు. సృష్టికర్త ప్రకృతిలో సకల రక్షణోపాయాలను (Safeguard)

పొందుపరిచాడు. చేయవలసిందల్లా ఒక్కటే - భర్తగానీ, భార్యగానీ ప్రకృతిలో దాగివున్న ఈ రక్షణోపాయాలను తెలుసుకుని, వాటిని తమ క్రియాత్మక జీవితానికి అన్వయించుకోవటం. ప్రకృతి ఎప్పటికీ మౌన భాషలోనే మాట్లాడుతుంది. మౌన భాషను వినగలిగే సామర్థ్యం ఉన్నవారే ప్రకృతి ఘోషను వింటారు. దాని ద్వారా లబ్ధి పొందుతారు. తద్వారా తమ జీవితాన్ని సఫలీకృతం చేసుకుంటారు.

## 17. వైఫల్యాన్ని సాఫల్యంగా మార్చే కళ

ఒక పారిశ్రామికవేత్త తన ముద్దుల పుత్రికను వెంటబెట్టుకుని నా వద్దకు వచ్చారు. మా అమ్మాయి వివాహం నిశ్చయమైందండీ. త్వరలోనే ఈమె పెండ్లి కాబోతోంది. ఈమె వైవాహిక జీవితం (Married Life) విజయవంతం కావాలని దీవించండి అని కోరాడు. ఆయన చెప్పినదంతా విన్న మీదట నా నోట అప్రయత్నంగా వెలువడిన మాటలివి -

Every Marriage is doomed to failure, except for
the one who knows the art of failure management

ప్రతి వివాహం విఫలం కావలసిందే. అయితే వైఫల్యాన్ని సాఫల్యంగా మలచుకునే కళ (నైపుణ్యం) ఉన్నవాడికి ఇది వర్తించదు. 'మరైతే ఆ కళ ఏమిటో మాకు వివరించండి' అన్నాడా ఆసామి. నేనన్నాను : మనిషి వివాహాన్ని ఆదర్శప్రాయపు దృష్టితో చూడకూడదు, ఆచరణాత్మక దృష్టితో మాత్రమే చూడాలి. ఇక తన అదృష్టంలో ఏ వివాహం వచ్చిందో దానినే భాగ్యంగా భావించి సంతోషపడాలి. వివాహానంతరం సాధారణంగా ఆలుమగలు తమ జీవిత భాగస్వామిని

'ఆదర్శ' కొలమానంతో కొలుస్తారు. ఆదర్శప్రాయం అనేది అందరికీ ప్రాప్తించదు. అందువల్ల తమకు సరైన పార్ట్నర్ దొరకలేదని ఫీలవుతారు. దంపతులిద్దరూ సాధారణంగా ఇదే భావనకు లోనై ఉంటారు. తత్ఫలితంగా వారు వివాహ బంధం పేరుతో ఏకమైనప్పటికీ వివాహ మాధుర్యాన్ని, ఆనందాన్ని ఆస్వాదించలేకపోతారు.

వాస్తవానికి ప్రతి స్త్రీ ఇతర స్త్రీల వంటిదే. అలాగే ప్రతి పురుషుడు ఇతర పురుషుల్లాంటివాడే. బాహ్య స్వరూపం రీత్యా జనులు ఒండొకరికి భిన్నంగా ఉన్నప్పటికీ లోపలి వ్యక్తిత్వాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఒకే స్థాయికి చెందినవారు. ఈ వాస్తవాన్ని గనక తెలుసుకుంటే, తనకు దొరికిన ఇల్లాలు ఇలలోనే అత్యుత్తమ ఇల్లాలని భర్తకు అనిపిస్తుంది. అలాగే తనకు లభించిన పతి ప్రపంచంలోనే అత్యుత్తమ శ్రేణికి చెందిన పతి అని భార్యకు అనిపిస్తుంది. వారిరువురూ ఈ యదార్థాన్ని తెలుసుకున్నప్పుడు ఇక వారి దాంపత్య జీవితంలో ఆవేదనకు, నిస్పృహకు తావుండదు. తరువాత వారు తాము అన్వేషిస్తూ ఉన్న ఆహ్లాదకరమయిన జీవితాన్ని పొందుతారు.

## 18. లైఫ్ మేనేజ్‌మెంట్

ఈ ప్రపంచంలో మనిషి విజయవంతమైన జీవితం గడపటానికి ఆర్ట్ ఆఫ్ లైఫ్ మేనేజ్‌మెంట్ (Art of Life Management) అనే నైపుణ్యాన్ని పుణికిపుచ్చుకోవాలి. ఆర్ట్ ఆఫ్ లైఫ్ మేనేజ్‌మెంట్ అంటే, మనిషి ఒక వైపు తనను తాను తెలుసుకోవాలి. మరోవైపు బయటి పరిస్థితులను బేరీజు వేసుకుంటూ ఉండాలి. దాంతోపాటే కేవలం

వాస్తవిక దృక్పథంతో తన జీవిత మ్యాప్‌ను రూపొందించుకోవాలి. దరిమిలా ఆ మ్యాప్ ప్రకారం ఆచరిస్తూ ఎప్పటికప్పుడు ఫలితాలను సమీక్షించుకుంటూ ఉండాలి. ఫలితాలను బట్టి ఆ మ్యాప్‌ను పున:పరిశీలిస్తూ ఉండాలి.

జీవితపు మ్యాప్‌గానీ, పథకంగానీ సరైనదా కాదా అనే దానికి గీటురాయి దాని ఫలితమే. ఏ జీవన పథకం సత్ఫలితాలనివ్వదో అది ముమ్మాటికీ సరైనది కాదు. మరే జీవన పథకం సత్ఫలితాలనిస్తుందో అదే సరైనది. ఏ క్రియాత్మక మ్యాప్‌నయినా సూత్రప్రాయమైన ప్రమాణంపై పరికించటం విజ్ఞత కాదు. తాము రూపొందించిన మ్యాప్‌ను దాని ఫలితాల వెలుగులో పరిశీలించటమే విజ్ఞత.

వైవాహిక జీవితం విషయంలో కూడా ఈ సూత్రమే సరైనది. వైవాహిక జీవితంలోని డెలికసీ ఏమిటంటే అది రక్తేతర సంబంధాల పునాదిపై నెలకొంటుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య రక్త సంబంధం ఉన్నప్పుడు ఏ ప్రణాళికాబద్ధమైన ప్రయత్నం జరగకున్నా సంబంధాలు ఏర్పడిపోతాయి. కాని భార్యాభర్తల సంబంధం అటువంటిది కాదు. అది ఇరువురు అపరిచిత వ్యక్తుల కలయిక ద్వారా ఏర్పడే అనుబంధం. అలాంటి సంబంధాన్ని సజావుగా కొనసాగించే సరైన ఉపాయం ఒక్కటే – దానిని గురించి బౌద్ధికంగా ఆలోచించాలి. బుద్ధికి లోబడి ఉండేలా చూడాలి. ఇంకా – దానిని సహేతుకంగా నడపాలి, భావావేశాలకు లోనై మాత్రం కాదు.

రక్త సంబంధంలో సహజంగానే భావావేశాల ప్రమేయం ఉంటుంది. ఈ భావోద్రేకాల ప్రమేయం ప్రతి దానికీ ప్రత్యామ్నాయంగా

పరిణమిస్తుంది. కాని రక్తేతర సంబంధపు సాఫల్యమంతా ఆలోచనతో, యుక్తితో నడపటంపైనే ఆధారభూతమై ఉంటుంది. రక్త సంబంధం ప్రకృతి ప్రేరకమై దానంతట అదే నడుస్తుంది. కాని రక్తేతర సంబంధంలో ఆ విధమయిన ప్రకృతి ప్రేరకం ఉండదు. రక్తేతర బంధాన్ని హేతుబద్ధమైన నిర్వహణా సామర్థ్యం (Rational Management) లేకుండా విజయవంతంగా నడపటం సంభవం కాదు – ఎందుకంటే రక్త సంబంధం ప్రకృతికి లోబడి ఏర్పడుతుంది. రక్తేతర బంధం అంతః చైతన్యానికి లోబడి ఏర్పడుతుంది.

## 19. ఎదురు చూసే విధానం

వేచి చూడండి (Wait and see) అనేది ప్రాచీన లోకోక్తి. ఇది కేవలం లోకోక్తి మాత్రమే కాదు, ఓ ప్రకృతి శాసనం కూడా. వేచి చూసే విధానం సత్ఫలితాన్ని స్వాగతించటం వంటిదే. ఈరోజు మీకు లభించని వస్తువును పొందటానికి మీరు రేపటి కొరకు ఎదురుచూస్తే, నిశ్చయంగా అది గొప్ప విజ్ఞతతో కూడిన విషయం. ఎందుకంటే ఈరోజు మీకు లభించనిది రేపటి రోజున మరింత మంచి స్థితిలో మీకు లభ్యం కావచ్చు.

వైవాహిక జీవితంలో భార్యాభర్తలు పప్పులో కాలు వేసేది ఇక్కడే. వారు తమ జీవిత భాగస్వామిని తాము ఊహించుకున్న స్థితిలో నేడే ... ఈనాడే పొందాలనుకుంటారు. ఈ విషయంలో వారు సమయమనే కారకాన్ని (Factor) విస్మరిస్తారు. వాస్తవానికి ఏ వస్తూవూ సమయానికి

ముందు లభ్యమవదు అనేది సర్వ విదితమే. ఈ ప్రపంచంలో రేపటి రోజున ప్రాప్తం కావలసి ఉన్న వస్తువు ఈ రోజే ప్రాప్తించటం అన్నది జరగని పని అన్న సంగతిని దంపతులిద్దరూ గ్రహించాలి.

వివాహానంతరం భార్యాభర్తలు ఒక ఇంట్లో కలుసుకున్నప్పుడు ఇద్దరికీ ఓ కొత్త అనుభవం కలుగుతుంది. ఇరువురూ సహజంగానే ఒండొకరి నుండి నేర్చుకోవాలనుకుంటారు. సహజంగానే ఇరువురూ తమను ఒండొకరికి అనుగుణంగా మలచుకోవాలని ఉబలాటపడతారు. ఈ సహజ ప్రక్రియ వివాహమైన తొలినాటి నుండే మొదలవుతుంది. ఇక దంపతులు చేయవలసిందేమిటంటే వారు ఈ ప్రకృతిపరమయిన ప్రక్రియ (Process) ను కొనసాగించటంలో సహాయకులు కావాలి. సహజమైన ఈ ప్రక్రియను అతలాకుతలం చేసే ఏ పనినీ వారు చేయకూడదు.

ఈ సహజ ప్రక్రియలో తోడ్పాటునందించటమే 'నిరీక్షణ' అసలు ఉద్దేశం. ఈ సహజ ప్రక్రియ నిరాఘాటంగా నడుస్తూ ఉండటమే 'వెయిట్ అండ్ సీ' లోని పరమార్థం. ఆ ప్రక్రియ చరమాంకానికి చేరుకునే దాకా ఈ నిరీక్షణ జరగాలి. నిరీక్షణ ఓ సర్వసామాన్య సూత్రం. అది ఓ పెద్ద విజయంతో ముడిపడి ఉంది. భార్యాభర్తల విషయంలో కూడా ఈ సూత్రమే సమంజసమైనది. మీరు కేవలం నిరీక్షించండి. ఆ తరువాత ఖచ్చితంగా మీరు కోరుకున్నది మీకు ప్రాప్తిస్తుంది. ఇది ప్రకృతి చట్టం. ఈ లోకంలో ప్రకృతి చట్టానికి మించిన చట్టమేదీ లేదు.

# 20. ఇల్లు : మనిషిని మానవునిగా మలిచే కర్మాగారం

తల్లిగా భావితరాన్ని తీర్చిదిద్దటం ఒక స్త్రీ విద్యుక్త ధర్మం. మానవ సంతతి ఒక ప్రవహించే నది వంటిది. అందులో నుంచి పాత నీరు పోయి కొత్త నీరు వచ్చి చేరుతుంటుంది. మానవ పయన బృందం ఉపమానం కూడా ఇలాంటిదే – పాత తరం పోతూ ఉంటుంది. నవతరం దాని స్థానాన్ని భర్తీ చేస్తూ ఉంటుంది. ఈ నవతరాన్ని తీర్చిదిద్దటమే తల్లి పని. ప్రతిసారీ నవతరం కొరకు మనిషిని మానవునిగా మలచి ఇవ్వటం ఆమె బాధ్యత.

మంచి మానవుడంటే ఎవరు? మంచి మానవులంటే అతనిలో సాహసం ఉండాలి. అతను నకారాత్మక ఆలోచనల నుండి పైకి వచ్చి సకారాత్మకంగా ఆలోచించేవాడై ఉండాలి. అతను నిర్మాణాత్మకమయిన పంథాలో జీవిత ప్రణాళికను రూపొందించుకోగలగాలి. అతను తన సమకాలీన సమాజానికి సమస్యగా పరిణమించకూడదు. తన సమాజానికి ఇచ్చే సభ్యుడు (Giver Member) అయి ఉండాలి. కేవలం పుచ్చుకునే సభ్యుడు (Taker Member)గా ఉండకూడదు.

ఈ విషయమై తల్లి చేయాల్సిందేమిటి? దీనిని మేము కొన్ని దృష్టాంతాల ద్వారా విశదీకరిస్తాము. మొట్టమొదట ఆమె తన పిల్లల్లో పరిపక్వత (Maturity)ని సృజించాలి. అపరిపక్వమయిన(Immaturity) మనస్తత్వంతో సభ్య సమాజంలోకి పంపకూడదు.

ఉదాహరణకు : సంపన్నుల ఇంట్లో పుట్టే మనిషిని సాధారణంగా అదృష్టవంతుడని అంటుంటారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన వాణ్ణి దురదృష్టవంతుడుగా వ్యవహరిస్తారు. ఇప్పుడు తల్లి చేయాల్సిందేమిటంటే, ఒకవేళ అతను పేద కుటుంబంలో జన్మిస్తే పేదవాడుగా పుట్టడం లేమికి తార్కాణం కాదని అతనికి బోధపరచాలి. ధనవంతుడయిన పిల్లవాని వద్ద ధనముంటే పేద పిల్లవాడి దగ్గర అంతకన్నా సంపన్నమయిన వస్తువు ఒకటి ఉంటుందని, అదే ప్రేరక శక్తి (Incentive) అని తల్లి అతనికి నూరిపోయాలి. ఈ ప్రేరణే అతని జీవితానికి టానిక్కుగా మారి అతన్ని ఉత్తేజితుణ్ణి చేస్తూ ఉంటుంది :

If a Rich person is born with a silver spoon in his mouth, the Poor person is born with an inventive spoon in his mouth.

"ప్రతి ధనవంతుడైన పిల్లవాడి తండ్రీ తాతలు ఒకప్పుడు పేదవారే. తరువాత వారు కష్టపడి ధనవంతులయ్యారు. వారిలాగే మీరు కఠోరంగా పరిశ్రమిస్తే మీరు కూడా ధనవంతులవుతార"ని తల్లి తన పిల్లలకు ఎరుకపరచాలి.

అలాగే – ఓ సైద్ధాంతిక మార్గవిహీనత ఉంది. దాన్నుండి కూడా తల్లి తన పిల్లలను కాపాడాలి. అదేమంటే సాధారణంగా మానవ వర్గాలను కలవారు – లేనివారు (Haves and Have Nots) అని రెండుగా విభజిస్తారు. ఈ వర్గ ద్వయ విభజనే (Wrong dichotomy) తప్పు.

మనం చూస్తుంటాం. పసితనంలో ఒక వ్యక్తి లేమికి గురైనవాడుగా కనిపిస్తాడు. పెద్దవాడయ్యాక కలవారి వర్గంలో ఉంటాడు. ఉదాహరణకు : సి.వి.రామన్, జె.డి.బిర్లా, ధీరుబాయి అంబానీ, డా॥ ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ మొదలయినవారు. ఇలాంటి వారు వేల

సంఖ్యలోనే ఉన్నారు. వారంతా బాల్యంలో లేనివారే. కాని తరువాత వారు కలవారి వర్గంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించారు. కాబట్టి ఈ ప్రపంచంలో కలవారు – లేనివారనే విభజన సరైంది కాదు. దానికి బదులు 'సంభావ్యత కలవారు – నిజంగా కలవారు' (Potential Haves and Actual Haves) అనే విభజన జరగాలి.

ఏ మనిషి జీవితంలోనయినా అన్నిటికన్నా ముఖ్యమైన వస్తువు సాహసం మరియు సకారాత్మక చైతన్యం. ప్రతి పాత తరం వారు తమ నవతరానికి ఈ మొక్కవోని సాహసాన్ని, చైతన్యాన్ని నూరిపోసి జీవన రంగంలో ప్రవేశపెట్టాలి.

## 21. విద్య - మహిళలు

విద్య పురుషులకు ఎంత అవసరమో స్త్రీలకూ అంతే అవసరం. విద్య లేకుండా ఇరువురూ అసంపూర్ణులే. దీనిని వారు ఉపేక్షించలేరు. విద్యను ఉపేక్షించటమంటే ఏరి కోరి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవటమే.

స్త్రీ పురుషులిరువురికీ విద్య ఎటువంటి ఆవశ్యకత అంటే దీని విషయంలో ఏ సాకూ, ఏ సంజాయిషీ స్వీకారయోగ్యం కాదు. 'ఒకవేళ మీ వద్ద తగు కారణం (సాకు) ఉన్నప్పటికీ దానిని వాడుకోకండి' అన్న లోకోక్తి ఇక్కడ అతికినట్లే సరిపోతుంది.

If you have a good excuse, don't use it.

విద్య కేవలం ఉద్యోగం (Job) కోసమే కాదు, పైగా జీవితాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవటానికి విద్య అవసరం. ప్రస్తుత కాలంలో

దేనికయినా సరే విద్య అవశ్యమైపోయింది. ఇలాంటి పరిస్థితిలో ఏ పురుషుడూ, ఏ స్త్రీ కూడా విద్యను విస్మరించి నెగ్గుకు రాలేరు.

ప్రతి మనిషి ఒక పశువు లాంటివాడే. మనిషిని పశుప్రాయం నుండి పైకెత్తి అతన్ని మానవ స్థాయికి చేర్చేదే విద్య. మనిషికీ – పశువుకీ మధ్య వ్యత్యాసం ఏర్పరచేదే విద్య. విద్య మనిషిలో దాగి ఉన్న ప్రతిభావ్యుత్పత్తులను బయటికి తీయటంలో దోహదపడుతుంది. అది అవకాశాన్ని (Potential) నిజమయిన (Actual) సంఘటనగా చేస్తుంది. ఈ పని విద్య లేకుండా సాధ్యమవదు.

ఇక్కడ 'విద్య' అంటే ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ అని భావం కాదు, వాస్తవికమయిన విద్య. మనిషిని విజ్ఞానం, వివేకంతో కూడిన జగత్తులో ప్రవేశపెట్టేదే అసలు విద్య. ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ ఒక వ్యక్తికి ఉద్యోగం ఇప్పించగలదు. కాని జ్ఞానం, యుక్తితో కూడిన విద్య మనిషిని మానవత్వపు అత్యున్నత శిఖరాలకు చేర్చుతుంది.

## 22. బాహ్య సౌందర్యం - ఆత్మ సౌందర్యం

తమకు అందగత్తె అయిన భార్య లభించాలని చాలామంది యువకులు కలలు గంటుంటారు. కాని ఈ కోరిక అవివేకంతో కూడుకున్నది. అందగత్తెగా పేరు మోసిన స్త్రీ సాధారణంగా సమస్యాత్మక మయిన భార్య (Problem wife) గా నిరూపితమవుతుంది. అలాంటి స్త్రీ అందం, ఆకర్షణ కొన్నాళ్ళే. ఆ తరువాత క్రైపు అంతా దిగిపోతుంది. అందుకే వివాహం (నికాహ్) విషయంలో మనిషి అందంకన్నా ఆత్మ సౌందర్యానికి, శీలానికి (Character) ప్రాముఖ్యం ఇవ్వాలి. శీలవతి అయిన ఇల్లాలే ఇలలో అందరికన్నా ఉత్తమురాలు.

ఫ్రాంక్‌ఫర్ట్ యూనివర్సిటీకి చెందిన మనస్తత్వవేత్త డా॥ జాన్ (Dr. John Ockert) ఏమంటాడంటే, ఎక్కువ అందగత్తెలయిన అమ్మాయిలు సాధారణంగా జీవితంలో విఫలమవుతుంటారు.

Gorgeous women feel beauty is the only asset, and they can not bear the ageing. Marilyn manroe, one of the prettiest women to emerge from Hollywood, is stated to have wept bitterly when she saw first traces of wrinkles in the mirror.

అందమే తమ ఏకైక మూలధనమని ఆకర్షణీయమయిన స్త్రీలు అనుకుంటూ ఉంటారు. వృద్ధాప్యాన్ని వారు సుతరామూ సహించలేరు.

మెరిలీన్ మాన్రో హాలీవుడ్‌లో అతిలోక సుందరిగా వర్ధిల్లింది. కాని ఆవిడగారు అద్దంలో తన ముఖాన్ని చూసుకున్నప్పుడు – మొదటిసారి ముఖంపై కనిపించిన ముడుతల్ని చూసుకుని వలవలా ఏడ్చేసిందట!

ఏ మగవాడికైనా అందగత్తె అయిన భార్య లభించకపోతే, ఒకందుకు అతను అదృష్టవంతుడనే అనాలి. వివాహం ఉద్దేశం అందమయిన ఆటబొమ్మను తెచ్చుకోవటం కాదు. మనిషి తన కొరకు ఉపయోగకరమయిన జీవిత భాగస్వామిని పొందటమే వివాహం అసలు ఉద్దేశ్యం. గుణం రీత్యా ఉత్తమమైనదే ఉత్తమ జీవిత భాగస్వామి, అంతేగాని సౌందర్యం దృష్ట్యా కాదు. ప్రతి వ్యక్తీ తన సమీప బంధువుల్లోనే, తన పరిసరాలలోనే ఇలాంటి దృష్టాంతాన్ని చూడగలడు. కాకపోతే వాస్తవిక దృష్టితో విషయాన్ని తరచి చూసే దక్షత ఉండాలి.

# 23. ప్రేమ వివాహాలు ఎందుకు ఫలించటం లేదు?

ఆధునిక యుగంలో ప్రేమ వివాహం (Love Marriage) పోకడ ప్రబలగానే తమ సమస్యకు పరిష్కారం లభించిందని చాలామంది అనుకున్నారు. అబ్బాయిలు - అమ్మాయిలు ప్రేమ వివాహం ద్వారా తమకు ఇష్టమయిన జీవిత భాగస్వామిని పొంది, ఆనందంగా జీవించవచ్చునని భావించారు. కాని ఈ పద్ధతి పూర్తిగా విఫలమైందని అనుభవపూర్వకంగా తేలింది. ప్రస్తుతం ప్రపంచమంతటా చాలామంది యువతీయువకులు ప్రేమ వివాహాలు చేసుకుంటున్నారు. కాని సర్వే ప్రకారం యాభైశాతం కంటే ఎక్కువ వివాహాలు విఫలమైపోతున్నాయి. మొత్తమ్మీద ప్రేమ వివాహం ప్రజలకు సంతోషకరమైన దాంపత్య జీవితపు కానుకను ఇవ్వలేకపోయింది.

దీనికి కారణం ఏమిటి? అంటే ప్రేమ వివాహం ఓ అసహజమైన పెండ్లికి నామాంతరం. ఒక అబ్బాయి - ఒక అమ్మాయి ఒండొకరిని చూసుకుని ఆకర్షితులవుతారు. మనసు పారేసుకుంటారు. పెండ్లి చేసుకుంటారు. కాని ప్రాక్టికల్‌గా సంసారం మొదలవగానే తెలిసివస్తుంది - మెరిసేదంతా బంగారం కాదని!

అసలు విషయం ఏమిటంటే పెండ్లికి ముందు ప్రేమ పేరిట జరిగిన వ్యవహారమంతా ఒక మోసం. వివాహానంతరం ఇరువురూ కాపురం చేయటం మొదలెట్టగానే అంతకు ముందు వారి కళ్లు ఆడిన దోబూచులాటలు, దొంగచూపులన్నీ ఒక ఎండమావి (Mirage) మాత్రమేనన్న సంగతి బోధపడుతుంది. యదార్థ స్థితి ముందుకు

వచ్చేస్తుంది. పెళ్ళికి పూర్వం చాలా గొప్పగా కనిపించినదంతా పెళ్ళి తర్వాత సాదాసీదాగా కానవస్తుంది. ఇక అక్కడి నుండి గొడవలు మొదలు. వ్యవహారం విడాకుల వరకూ వెళుతుంది. లేదా అలుమగల్లో నిస్పృహ అలుముకుంటుంది.

అందుకే పిల్లలు పెళ్ళి విషయాన్ని తమ పెద్దలకే వదిలేయాలి. పెద్దలు కూడా ఈ విషయాన్ని గంభీరంగా తీసుకోవాలి. పిల్లల్ని సంప్రదించి, వారి అభిరుచులేమిటో తెలుసుకుని తదనుగుణంగా ఒక నిర్ణయానికి రావాలి.

## 24. అది కాఠిన్యమా లేక పట్టుదలా?

ఓ విదేశీ పర్యటన సందర్భంగా ఓ క్రైస్తవ మహిళ తారసపడింది. మాటల మధ్యలో, తన భర్త చాలా కఠినాత్ముడు (Stubborn) అని చెప్పుకొచ్చిందామె. ఏం చేయాలో చెప్పమని సలహా అడిగింది. నేనామెకు చెప్పాను – ఇదో పెద్ద సమస్యే కాదు. ఇది కేవలం ఆలోచనకు సంబంధించిన సమస్య. నువ్వు నీ ఆలోచనలను మార్చుకో. సమస్య దీంతో సద్దుమణిగిపోతుంది. నా భర్త కఠినాత్ముడు అన్న ఆలోచనే అసలు నీ మనసులో రానీయకు. 'కఠినం' అనే పదమే నకారాత్మకమైనది. నకారాత్మక దృష్టితో ఏ విషయాన్ని తరచిచూసినా న్యాయబద్ధంగా ఆలోచించటం కష్టం. అందుకే ముందు నీవు పాజిటివ్‌గా ఆలోచించు. పాజిటివ్ పదజాలాన్ని ఉపయోగించు.

నువ్వు నీ భర్తను మొండి ఘటమనో, కఠినుడనో అనే బదులు పట్టుదల (Determination) గలవాడని అను. ఎందుకంటే నీ భర్తలో

పట్టుదల ఎక్కువగా ఉంది. ఆయన ఏ విషయంలోనయినా చాలా ఖచ్చితంగా, నిర్దిష్టంగా ఆలోచిస్తాడు. ఇది పురుష లక్షణం. నిశ్చయంగా ఇది కొనియాడదగిన లక్షణం. ఈ లక్షణం లేనివాడు జీవితంలోని సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కోలేడు. సవాళ్ళను ఎదుర్కొనలేనివాడు జీవితంలో విజయం కూడా సాధించలేడు.

ఆ మహిళ బహు భాషా కోవిదురాలు. వృత్తిపరంగా దుబాసీ (Interpreter) గా పనిచేస్తోంది.

నేనామెతో అన్నాను : చూడమ్మా! నీ వృత్తి సవాళ్ళతో కూడుకున్నది కాదు. ఈ వృత్తిలో మృదుత్వం ఉండాలి. నీ మృదు స్వభావం నీ వృత్తికి సరిగ్గా సరిపోయింది. కాని నీ భర్త వ్యవహారం ఇలాంటిది కాదు. ఆయన గారు ఒక మల్టీ నేషనల్ కంపెనీలో మేనేజర్‌గా ఉన్నాడు. ఆ ఉద్యోగంలో తరచూ సవాళ్ళు ఎదురవుతుంటాయి. దేవుడు నిన్ను మెతక మనిషిగా చేసి నీ వృత్తిలో నువ్వు రాణించేలా చేశాడు. నీ భర్త తన ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలంటే స్ట్రిక్టుగా ఉండటం అవసరం. అందుకే దేవుడు అతన్ని ఆ విధంగా చేశాడు. ఇలా ఉన్నందుకు నీవు దైవానికి ధన్యవాదాలు తెలుపుకోవాలే గాని, ఫిర్యాదులు చేయకూడదు.

వ్యవహారంలో పాజిటివ్ థింకింగ్ మనిషికి పాజిటివ్ ఫలితాన్ని ఇస్తుంది. నెగటివ్ థింకింగ్ వల్ల ఫలితాలు కూడా నెగటివ్‌గానే ఉంటాయి. జీవితంలోని ఇతర వ్యవహారాలకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. సంసారానికి కూడా ఇదే వర్తిస్తుంది. ఈ జీవన సూత్రాన్ని ఈ లోకంలో తెలుసుకోవటమే విజయానికి తొలి మెట్టు.

## 25. గోరంత దానిని కొండంత చేయకండి

భార్యాభర్తల మధ్య జరిగే గొడవలకు చిన్న చిన్న విషయాలే కారణమవుతాయి. గోరంత విషయంపై విభేదం మొదలై అది కొండంతగా మారుతుంది. భార్యాభర్తలు అహోరాత్రులు ఒకచోట ఉంటారు. ఇదే అసలు గొడవకు మూలం. వారిద్దరే గనక కాకతాళీయంగా కాస్సేపు కటుసుకునే వారయితే వారి మధ్య అసలు ఏ గొడవా ఉండదు. ఉదాహరణకు : వారు ఏ ప్రయాణంలోనో, పార్కులోనో కలిశారనుకోండి – వివాదానికి అవకాశమెక్కడుంటుందీ? సమతౌల్యంతో కూడిన విషయంపై అసమతౌల్యంతో కూడిన ప్రతిస్పందనే సదా వివాదానికి కారణమవుతుంది.

భార్యాభర్తలు గనక ఈ విషయాన్ని తెలుసుకోగలిగితే వారి మధ్య ఏ పెద్ద గొడవా ఉండదు. ఈ యదార్థాన్ని తెలుసుకోకపోవటం వల్లనే తమ మధ్య పొడసూపే విభేదాలను నిజమయిన (Real) విభేదం అనుకుంటున్నారు.

ప్రతి స్త్రీ – ప్రతి పురుషుని స్వభావం ప్రకృతిపరంగా పరస్పర విరుద్ధంగానే ఉంటుంది. స్వాభావికమయిన ఈ విభేదం ఎప్పుడూ ఉండేదే. తాత్కాలిక సమావేశాలలో అది సమస్యగా పరిణమించదు. కాని ఒక స్త్రీ – ఒక పురుషుడు శాశ్వతంగా ఒక చోట కలిసి జీవిస్తున్నప్పుడు విభేదాలు పదే పదే పునరావృతం అవుతుంటాయి. ఒక్కోసారి అవి చిలికి చిలికి గాలివానగా కూడా మారుతుంటాయి. ఇది

మానసికమయిన సమస్యే గాని వాస్తవికమయినది కాదన్న విషయాన్ని దంపతులు గ్రహించాలి. ఇది గ్రహించినపుడు వారు దానిని ఉపేక్షిస్తారు.

తెలియకపోవటం చేతనే ప్రతి స్త్రీ పురుషుని జీవితం విరుద్ధ భావాలకు నిలయమవుతుంది. వారు తమ ఇంటి నాలుగుగోడల మధ్య అదేపనిగా గొడవపడుతుంటారు. కాని బయటి ప్రపంచంలోకి రాగానే వారి ప్రవర్తన మారిపోతుంది. జనుల యెడల వారు మామూలుగానే వ్యవహరిస్తారు. అందుకే – ఆలుమగలు తమలోని ఈ విరుద్ధమయిన ధోరణిని మార్చుకోవాలి. అప్పుడు బయటి ప్రపంచంలో బ్యాలెన్సుగా ఉన్నట్లే వారి జీవితం ఇంట్లో కూడా బ్యాలెన్సులోకి వచ్చేస్తుంది. జీవితంలో సాధారణంగా సమస్యలు 'తెలియకపోవటం' చేతనే తలెత్తుతుంటాయి. తెలుసుకుంటే అనవసరమయిన సమస్యల నుండి వారు సురక్షితంగా ఉండగలుగుతారు. కాబట్టి తెలుసుకొనుట వారి ధర్మం. తెలియకుంటే వారి ఖర్మం.

## 26. జోక్యరహిత విధానం

"మీ దాంపత్య జీవితం ఎలా ఉంది?" అని నేనొక విద్యావంతుణ్ణి అడిగాను. "హ్యాపీగా ఉందన్నాడు" ఆయన. అతనిలా అన్నాడు : "మా ఇంట్లో ఆహ్లాదకరమయిన వాతావరణం నెలకొని ఉంటుంది. మా ఆవిడ – నేను ఎప్పుడు ఏ విషయంలోనూ గొడవపడము". "దీని వెనుక గల రహస్యం ఏమిటో చెప్పగలరా!?" అని అడిగాను. "ఒక్క మాటలో

చెప్పాలంటే ఈ సక్సెస్ వెనుకగల రహస్యం జోక్యరహిత విధానం (Non-Interference Policy) అన్నాడాయన. అంటే మేము పరస్పరం ఒక అవగాహనకు వచ్చాం. అనవసరంగా నేను ఆమె వ్యవహారంలోగానీ, ఆమె నా వ్యవహారంలో గానీ జోక్యం చేసుకోవటం అనేది ఉండదు.

దాంపత్య జీవితాన్ని ఆహ్లాదకరంగా మలచటానికి ఇదొక చక్కని సూత్రం. ఎందుకంటే సృష్టికర్త ప్రతి స్త్రీని – ప్రతి పురుషుణ్ణి విభిన్న స్వభావులుగా సృష్టించాడు. ప్రతి పురుషుడు మిస్టర్ డిఫ్రెంట్‌గా, ప్రతి స్త్రీ మిస్ డిఫ్రెంట్‌గా ఉంటారు. ఈ స్థితిలో – విభిన్న వ్యక్తుల మధ్య గల సంబంధానికి మారు పేరే దాంపత్య బంధం. ఈ వ్యత్యాసం సృష్టికర్త తరఫున సృష్టించబడినది కావటం చేత దానిని మార్చటం మన తరం కాదు. అందుకే ఈ వ్యత్యాసాన్ని మార్చటానికి మనం విఫలయత్నం చేయకూడదు. దానికి బదులు వ్యత్యాసంతోనే సహజీవనం సాగించేందుకు యత్నించాలి. ఈ సూత్రాన్ని ఒక్క ముక్కలో చెప్పాలంటే "ఆర్ట్ ఆఫ్ డిఫరెన్స్ మేనేజ్‌మెంట్" (Art of Difference Management) అనవచ్చు.

ఈ వ్యత్యాసం చెడ్డదేమీ కాదు. పైగా ఇందులో ఓ గొప్ప ప్రయోజనం కూడా ఇమిడి ఉంది. వ్యత్యాసం అంటే అది కేవలం వ్యత్యాసం కాదు. దాని అంతరార్థం రెండు విభిన్న శక్తి సామర్థ్యాలు, తెలివితేటలు. ఒకవేళ స్త్రీ పురుషులిద్దరిలో అన్నివిధాలా 'సమానత' ఉంటే అది శ్రేయోదాయకం కాబోదు. సమానత లేకపోవటమే ప్రగతికి సోపానం. అందుకే అంటారు – జనులంతా ఒకే విధంగా ఆలోచించ గలిగితే ఏ ఒక్కడూ అధికంగా ఆలోచించడిని!

When everyone thinks alike, no one thinks very much.

ఉమ్మడి జీవితం కొరకు జోక్యరహిత విధానం అత్యుత్తమ విధానం – ఇంటి బయటా, ఇంటి లోపల కూడా!

## 27. విజ్ఞత గల మహిళామణి

మహారాష్ట్రకు చెందిన ఒక కుటుంబ వ్యవహారం నా దృష్టికి వచ్చింది. ఒక అమ్మాయి తాను మెచ్చిన ఒక అబ్బాయిని మనువాడింది. అబ్బాయి కూడా విద్యావంతుడైన ముస్లిమే. వారిద్దరూ సుఖంగానే సంసారం చేస్తున్నారు. వారికొక బాబు కూడా పుట్టాడు. కాని ఆ తరువాత కొద్ది కాలానికే వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. అవి చిలికి చిలికి గాలివానగా మారాయి. సంసార నౌక ఆటుపోట్లకు గురయింది. ఆ అమ్మాయి భర్తపై అలిగి పుట్టింటికి వెళ్ళిపోయింది. భర్త గురించి తన తల్లితో ఏవేవో చెప్పుకుంది. అంతా విన్నమీదట తల్లి ఒకే మాటంది – "మళ్ళీ పెళ్లి జరగని పని. నీ భర్త దగ్గరికయినా వెళ్లు లేదంటే విషం త్రాగి చచ్చిపోవటమన్నా చెయ్యి."

తల్లి మాట ఒక్కసారి పిడుగులా పడింది ఆ అమ్మాయిపై. తల్లడిల్లిపోయింది. బ్రతిమాలింది. కాని తల్లి తొణకలేదు. నేను చెప్పాల్సింది చెప్పేశాను. ఇక నీ ఇష్టం అంది.

పిడుగులాంటి ఈ సమాధనం ఆ అమ్మాయిలో కొత్త ఆలోచనను సృజించింది. ఆ రోజుల్లోనే ఆ అమ్మాయికి మీ ఈ రచయిత వ్రాసిన 'రాజె హయత్' (జీవన రహస్యం – పేజి : 292) పుస్తకం చేజిక్కింది. ఆ అమ్మాయి ఆ పుస్తకాన్ని చదివింది. తల్లి చెప్పినదాంట్లో వాస్తవముందని గ్రహించింది. తాను తన భర్తతో కలసిమెలసి

జీవించటమే సరయిన ప్రత్యామ్నాయం (Option) అని అనిపించింది.

మరి కొన్నాళ్ళు ఆలోచించింది. కడకు భర్త వద్దకు చేరటమే సమంజసమని భావించి, బేషరతుగా కాపురానికి వెళ్ళిపోయింది. వారిద్దరూ సంతోషంగా తమ జీవిత నౌకను నడపటం ఇటీవల ఒక ప్రయాణ సందర్భంగా నేను గమనించాను. విభేదం ఒక రబ్బరు లాంటిది. సాగదీస్తే సాగుతుంది. లేకుంటే లేదు.

## 28. పుట్టింటి ఊహల్లో విహరించటమే పొరపాటు

ప్రాచ్య మహిళల్లో సర్వసాధారణంగా ఉన్న స్వభావం ఏమిటంటే వివాహానంతరం వారు తమ మెట్టినిల్లుకు వచ్చినప్పటికీ మానసికంగా పుట్టింటిలోనే ఊపిరి పీలుస్తుంటారు. భౌతికంగా వారు అత్తవారింట ఉంటారు గాని మానసికంగా తమ పుట్టింటి జ్ఞాపకాల్లో తాదాత్మ్యం చెందుతూ ఉంటారు. స్త్రీ ఈ స్వభావం వాస్తవ విరుద్ధమైనది. దీనికి గాను వారు ఒక్కోసారి భారీ మూల్యమే చెల్లించాల్సి వస్తుంది. వారు అత్తవారింట్లో అనవసరంగా ఆందోళనకు లోనై ఉంటారు. వారికి సుఖప్రదమయిన జీవితం లభించదు.

మహిళల్లో ఉండే ఈ అవాస్తవిక స్వభావానికి ప్రధాన కారణం వారి తల్లిదండ్రులే. తల్లిదండ్రులు చూపే గారాలవల్ల, వారు చెప్పే కుహనా మాటలవల్ల వారి గారాల పట్టీ నవజీవన చైతన్యాన్ని పొందజాలదు. ప్రేమానురాగాల పేరిటే తల్లిదండ్రులు ఇలా చేస్తారు. కాని పరిణామం రీత్యా అది 'శత్రువు'గా ముందుకు వస్తుంది.

తల్లిదండ్రులు కొన్నాళ్ళకో, కొన్నేండ్లకో చనిపోతారు. కాని వారు పోతూ పోతూ తమ ముద్దుల పుత్రికను అవాస్తవికమయిన సమస్యకు లోనుచేసి మరీ పోతారు.

నాకొక తండ్రి గురించి తెలుసు. నికాహ్ తరువాత తన కూతురికి వీడ్కోలు చెబుతున్నప్పుడు కూతురితో ఇలా అన్నాడు : "అమ్మా! నువ్వు ఎక్కడికెళుతున్నావో అదే నీ ఇల్లు. నీ అత్తామామలే నీ తల్లిదండ్రులు. మేము నీ కోసం దుఆ చేస్తుంటాం. కాని ఇప్పుడు నీ ఇల్లు కూడా మారిపోయింది. నీ తల్లిదండ్రులు కూడా మారిపోయారు. ఈ విషయం మరువబోకు." తండ్రి ఉపదేశం ఆ బిడ్డపాలిట శ్రేయోదాయకమయింది. అత్తవారింటికి చేరుకోగానే ఆ పిల్ల ఆ ఇంటిని తన ఇల్లుగా భావించింది. అంతే, పుట్టింట్లో లభించిన ప్రేమానురాగాలే అత్తవారింట్లోనూ ఆమెకు లభించాయి. ఆమె ఆ ఇంటి కోడలిగానే కాదు, కూతురిగా కూడా పరిగణించబడింది.

వాస్తవిక దృష్టే జీవితంలో విజయ రహస్యం. వాస్తవ విరుద్ధమయిన స్వభావమే సమస్యలకు మూల సరోవరం. ఈ జీవిత సత్యాన్ని తెలుసుకున్న ఆలుమగలు నిశ్చయంగా తమ జీవితాన్ని ఆహ్లాదకరంగా మలచుకుంటారు. తమ చల్లని లోగిలిలో ఆనందాన్ని నింపుకుంటారు, అనురాగాన్ని పండించుకుంటారు.

## 29. అసహజమైన ఆకాంక్ష

సుప్రసిద్ధ భారత హిందీ గాయకుడు ముహమ్మద్ రఫీ (మరణం : 1980) పాడిన ఒక పాట తల్లిదండ్రులను ఆలోచనా సాగరంలో ముంచెత్తింది. ముహమ్మద్ రఫీ స్వయంగా ఆ పాట పాడి ఏడ్చేశారని

అంటుంటారు. ఈ పాటలో తండ్రి అత్తవారింటికి వెళ్ళే తన కూతురికి వీడ్కోలు చెబుతూ ఇలా అంటాడు :

బాబుల్ కి దుఆయె లేతీజా జా తుఝ్‌కు సుఖీ సంసార్ మిలే

మైకేకి కభీ న యాద్ ఆయె ససురాలుమె ఇత్నా ప్యార్ మిలే

(నీ తండ్రి దీవెనలను వెంటబెట్టుకుని వెళ్ళమ్మా. అత్తవారింట నీకు సుఖ సంతోషాలు లభించాలని ఈ తండ్రి దీవిస్తున్నాడు. అక్కడ నీకు లభించే ప్రేమానురాగాలకు, నీవు పుట్టింటినే మరచిపోవాలమ్మా!)

ఈ మాట చెప్పుకోవటానికి, చదువుకోవటానికి అర్థంగానే ఉండొచ్చు. కాని ఇది ప్రకృతి శాసనానికి విరుద్ధం. ప్రస్తుత ప్రపంచంలో ఏ అబ్బాయికీ, ఏ అమ్మాయికీ ఇలాంటి సుఖసంతోషాలుగానీ, ప్రేమానురాగాలు గానీ లభించవు. అలాంటప్పుడు ఈ రకమయిన సుఖసంతోషాలను భార్యాభర్తల విజయవంతమైన జీవితానికి గీటురాయిగా భావించటం అన్యాయమే. ఎందుకంటే దీనివల్ల వారిరువురిలో వాస్తవ విరుద్ధమయిన ఆలోచనా ధోరణి పెంపొందుతుంది. అవాస్తవిక దృష్టి కోణంతో ఈ ప్రపంచంలో విజయవంతమయిన జీవితం గడపటం ఎవరికీ సాధ్యం కాదు.

ఈ అవాస్తవిక ధోరణి మూలంగా అటు తల్లిదండ్రుల మనసు లోనూ, ఇటు కూతురి మస్తిష్కంలోనూ ఒకే ఆలోచన ఉంటుంది – ఈ పెళ్ళి సరైన చోట జరగలేదని! దాంతో వారు నెగటివ్ భావాలతోనే జీవిస్తారు. నెగటివ్ భావాలతోనే మరణిస్తారు. ఒకవేళ ప్రజలు జీవిత సత్యాన్ని తెలుసుకుంటే, తల్లిదండ్రులు తమ కూతురిని అవాస్తవిక, అసహజ ఆకాంక్షలకు బదులు, ఆమెను సమకాలీన జీవన విధానానికి అనుగుణంగా తీర్చుదిద్దుతారు. ఆమె ఈ నూతన పరిస్థితులను

ఎదుర్కోవటానికి ఉపక్రమించబోతున్నప్పుడు ఆమెకు పాజిటివ్ థింకింగ్‌ని నూరిపోస్తారు. తద్వారా కొంగ్రొత్త పరిస్థితులను ఛాలెంజ్‌గా తీసుకుని, దైవ ప్రసాదితమయిన శక్తియుక్తులను సద్వినియోగం చేసుకోవటం ద్వారా ఆమె తన కొరకు విజయవంతమయిన జీవితాన్ని నిర్మించుకో గలుగుతుంది.

జీవితం ఒక సవాలు – స్త్రీకి, పురుషునికి కూడా! ఈ సత్యాన్ని తెలుసుకున్నవారు తమకు ఎదురైన సవాలును ప్రగతికి మెట్టుగా భావిస్తారు. దానిని ఎక్కుతూ ఉన్నత జీవన సోపానాల వరకూ చేరుకుంటారు. భౌతిక సుఖం మాత్రమే సుఖం కాదు, మనిషి తన పరిస్థితుల కనుగుణంగా సమరసం చెందుతూ, సర్దుకుపోవటం (Adjustment) నేర్చుకోవటమే సుఖం.

## 30. పుట్టింటికి - మెట్టింటికీ మధ్య తేడా

ఒక అమ్మాయి తన పుట్టింట్లో ఉన్నప్పుడు తన వారి మధ్య ఉంటుంది. వారితో ఆమెకు రక్త సంబంధం (Blood Relationship) ఉంది. ఈ రక్త సంబంధం మూలంగా ఆమెకు పుట్టింట్లో – ఏకపక్షంగా – అవ్యాజానురాగాల వాతావరణం లభిస్తుంది – "నీవు ఇక్కడ ఏమీ చేయకపోయినాసరే నీకు అన్నీ లభిస్తాయి" అనే వాతావరణం అది!

కాని అత్తవారింటి వ్యవహారం ఇందుకు భిన్నం. ఇక్కడ ఆమె రక్తేతర బంధువుల మధ్య నివసించవలసి ఉంటుంది. పుట్టింట్లో ఏమీ ఇవ్వకపోయినా పుచ్చుకునే సూత్రం నెలకొని ఉండేది. కాని అత్తింట్లో "ఇస్తేనే పుచ్చుకుంటావ్" అనే సూత్రం అన్వయిస్తుంది. ఇవ్వకపోతే ఏమీ లభించదు.

ఆడపిల్లలు సాధారణంగా పుట్టింట్లో – అత్తవారింట్లో ఉండే ఈ తేడాను విస్మరిస్తుంటారు. అందుకే వారు నిత్యం ఓ అవాస్తవిక భావనలో ఊపిరి పీలుస్తుంటారు – అంటే పుట్టింటిని మంచిదిగా, అత్తింటిని తద్భిన్నంగా భావించటం! ఈ స్వభావం స్త్రీలలో సర్వసాధారణం. దీని నష్టం కూడా చాలావరకు స్త్రీలే భరిస్తూ ఉంటారు. వారు ఈ అవాస్తవిక భావన కారణంగా అటు అత్తామామలతోనూ, ఇటు కట్టుకున్న భర్తతోనూ గట్టి సంబంధం ఏర్పరచుకోలేరు.

సృష్టికర్త ప్రతి స్త్రీని, పురుషుణ్ణి ప్రత్యేక శక్తి సామర్థ్యాలతో పుట్టించాడు. ఈ లోకంలో ప్రతి పురుషుడూ, ప్రతి స్త్రీ ఓ కీలక పాత్రను పోషించవలసి ఉంది. ఈ పాత్రను పోషించేందుకు స్త్రీ తన కొత్త బంధువులతో కలుపుగోలుగా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కాని చాలామంది స్త్రీలు ఈ విషయంలో వెనుకంజవేస్తూ ఉంటారు. తత్ఫలితంగా సృష్టికర్త వారి నుండి ఆశించిన భూమికను వారు నిర్వర్తించలేకపోతారు. ఈ ప్రపంచంలో ఏ ముఖ్య పాత్రను పోషించాలన్నా సామూహిక కృషి అవసరం. ఇల్లు కూడా ఈ రకమయిన ఓ సామూహిక సంస్థే. ప్రతి ఇల్లూ తన సామూహిక కృషి వల్ల ఓ గొప్పకార్యం సాధించగలుగుతుంది. అయితే తమ గృహ సీమను ఓ సామూహిక, సంఘటిత సంస్థగా భావించినవారే ఈ గొప్ప కార్యాన్ని చేయగలుగుతారు.

యదార్థమేమిటంటే ప్రతి స్త్రీ పాలిట ఆమె అత్తవారిల్లు కూడా ఆమె పుట్టినిల్లు మాదిరిగా ఆమె స్వంత ఇల్లే.

# 31. ఓ గమనార్హ విషయం

అమెరికా పర్యటన సందర్భంగా ఓసారి ఒక అమెరికన్ ముస్లిం ఇంట కొన్నాళ్ళపాటు అతిథిగా ఉండే అవకాశం లభించింది. ఆ వ్యక్తి వివాహం ఓ పాకిస్తానీ ముస్లిం మహిళతో జరిగింది. ఆమె పుట్టింది పాకిస్తాన్‌లో. పెరిగింది పాకిస్తాన్లో. పెండ్లి అయ్యాక ఆమె కాపురానికి అమెరికా వచ్చింది.

ఒకనాడు భర్త తన ఉద్యోగానికి వెళ్ళిపోయాక ఆ పిల్ల నన్ను పలకరించటానికి వచ్చింది. నేనేమన్నా ఉపదేశిస్తానేమోనని వచ్చింది కాబోలు. కాని నా గదిలోకి రాగానే దుఃఖంతో విలపించసాగింది. ఏమీ చెప్పకుండానే తిరిగి వెళ్ళిపోయింది. మరునాడు ఆమె చెప్పింది – నా భర్త నా యెడల సంతోషంగా లేరు. నేను ఈ దేశం విడిచి నా తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళిపోవాలనిపిస్తోంది అని.

నేనీ విషయంపై సీరియస్‌గా ఆలోచించాను. ఆమెను గుచ్చి గుచ్చి అడిగిన మీదట అసలు విషయం తెలిసింది. ఆమె దుఃఖానికి అసలు కారణం ఆమె తల్లిదండ్రుల అవివేకమే. ఆ అమ్మాయి తల్లిదండ్రులు పాకిస్తాన్‌లో ఆమెను గారాబంగా పెంచారు. ఇంటి పనులు చేయించలేదు. ఇంటి పనిగానీ, వంట పనిగానీ ఆమెకు బొత్తిగా రాదు. పెండ్లీడుకు వచ్చాక అమెరికాలో ఉద్యోగం చేసే యువకుడికి ఇచ్చి పెండ్లి చేశారు. ఆమె భర్తలో ఏ లోపమూ లేదు. మంచివాడే. కాకపోతే క్రియాత్మక జీవితంలోని ఓ కోణం ఆలుమగల మధ్య అశాంతికి కారణం అయ్యింది.

భారత – పాకిస్తాన్‌లలో ఇంటిపనుల కోసం పని మనుషులు

సులభంగా దొరుకుతారు. అందువల్ల తల్లిదండ్రులు ఇంటి పనులన్నీ నౌకర్లతో చేయించి ఆడపిల్లలను అల్లారు ముద్దుగా పెంచుతారు. పెద్ద మనిషి అయ్యేవరకూ గోరు ముద్దలు తినిపిస్తూనే ఉంటారు. కాని అమెరికా జీవితం ఇందుకు పూర్తిగా భిన్నం. అక్కడ ఇంట్లో పని మనుషులు దొరకరు. ఇంటి పనులను ఆడవాళ్ళు స్వయంగా చేసుకోవాల్సిందే. రెండు దేశాల మధ్య ఉన్న ఈ తేడాయే ఆ పిల్ల కొరకు సమస్యగా మారింది. తల్లిదండ్రుల గారాబమే ఆమె పాలిట సమస్య అయింది. ఒకవేళ ఆమె తల్లిదండ్రులు ఇంటి పనులను చేయించి ఉంటే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు.

## 32. తల్లిపాత్ర గాడి తప్పరాదు

తల్లి తన బిడ్డలను అతిగా ప్రేమిస్తుంది. ఒక్కోసారి బిడ్డలపై గల మమత ఆమె బుద్ధీజ్ఞానాలను కూడా స్తంభింపజేస్తుంది. పిల్లల విషయంలో ఆమె సహేతుకంగా ఆలోచించదు. భావోద్రేకాలకు లోబడి నడుచుకుంటుంది.. పిల్లల ప్రతి కోరికా తీర్చాలన్నదే ఆమె లక్ష్యమై ఉంటుంది. నిజానికి ఒక తల్లిగా ఆమె తన పిల్లల ఉజ్వల భవిష్యత్తును కోరుకోవాలి. దానికోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలి.

ప్రతి పిల్లాడు ప్రకృతి (సహజత్వం) పై పుడతాడు. పుట్టుకరీత్యా అతను మిస్టర్ నేచర్ అయి ఉంటాడు. కాని ఆ తరువాత కండీషనింగ్‌ని బట్టి ఆ పిల్లవాడు తన సహజ స్థితికి దూరమైపోతాడు. తల్లి తన నిర్మాణాత్మక పాత్రను పోషించాల్సింది ఇక్కడే. ఆమె తన పిల్లవాని కోర్కెలు తీర్చే 'సాధనం' కారాదు. పైగా ఆమె తన పిల్లవాడిని అన్నిరకాల

వైముఖ్యాల నుండి, చెడుగుల నుండి రక్షించి, అతన్ని నిజ నైజంపై నడిపించాలి.

తల్లులు ప్రేమాతిశయంతో తమ పిల్లల ప్రతి కోర్కెనూ తీర్చాలని ఆరాటపడుతుంటారు. తత్ఫలితంగా పిల్లవాడు ఊహాలోకాల్లో విహరిస్తూనే యుక్తవయస్సుకు చేరుకుంటాడు. తాను కోరిందల్లా తన ముంగిట వాలాలన్నది అతని అభిలాష అయి ఉంటుంది. కాని బయటి ప్రపంచంలో అడుగు పెట్టినపుడు అంతా అతనికి వ్యతిరేకంగా కనిపిస్తుంది. దీని పరిణామం తీవ్రంగా ఉంటుంది. అలాంటి యువకుల మనసులో ఒక విషయం నాటుకుపోతుంది – తమ కుటుంబీకులు చాలా మంచివారు! కాని ఈ బయటి లోకం చాలా చెడ్డది! ఇంటి వాతావరణానికి – బయటి వాతావరణానికి మధ్యగల ఈ వ్యత్యాసమే నేటి మనుషుల్లోని నకారాత్మక ఆలోచనలకు ప్రధాన కారణం. నేడు ప్రతి మనిషీ బాహాటంగా గానీ, లోలోపల గానీ ఇతరులను ద్వేషిస్తుంటాడు. పరిస్థితుల ఈ స్వరూపానికి బాధ్యత తమ పాత్రను సక్రమంగా నిర్వర్తించలేకపోయని తల్లులదే. సృష్టికర్త ప్రతి మాతృశ్రీ హృదయంలో కన్న పిల్లల కొరకు మాయని మమతను ఉంచాడు. ఈ మమతానురాగాలు ఎందుకు? అవి కోరేదేమిటి? ప్రతి కష్టాన్నీ భరిస్తూ తన పిల్లల శీల నిర్మాణం కోసం కృషి చేసేందుకు! కాని తల్లులు తమలోని ఈ సహజ ప్రేమానురాగాలను గారాబం వరకే పరిమితం చేశారు. తత్కారణంగా మానవత చెడిపోయిన మనుషుల అడవిగా మారిపోయింది.

## 33. పిల్లల ధార్మిక శిక్షణ

ప్రస్తుత పరిస్థితులలో పిల్లల ధార్మిక శిక్షణకై ఏం చేయాలండీ! అని చాలామంది తల్లిదండ్రులు అడుగుతుంటారు. నా సమాధానం ఎప్పుడూ ఒక్కటే – పిల్లల శిక్షణ సంగతి తరువాత. ముందు పెద్దలు తమను తాము తర్ఫీదునిచ్చుకోవాలి. ప్రస్తుత కాలంలో పిల్లలలోని విశృంఖలత్వానికి ప్రధాన కారణం బయటి వాతావరణం కాదు, ఇంటి వాతావరణమే. ఇంటి వాతావరణం వెనుక ఉన్నదెవరు? తల్లిదండ్రులే కదా! ఇంటి వాతావరణం నిజ భావంలో ధార్మిక వాతావరణం – పరలోక ప్రధానమైన వాతావరణం – కానంతవరకూ పిల్లల్లో పరివర్తన రాదు.

నేటి యుగంలో అసలైన పరీక్ష ధనమే. మనిషి నేడు బాగా సంపాదిస్తున్నాడు. తప్పు లేదు. కాని నేటి తల్లిదండ్రుల సంపాదన యొక్క ప్రధాన ఉద్దేశం ఇంట్లో విలాసవంతమైన వస్తువులను సమకూర్చటం. పిలల్ల ప్రతి కోర్కెను తీర్చటం! ఈ మోజు ఎంతగా పెరిగిపోయిందంటే, దాదాపు ఏ ఇల్లూ ఈ ట్రెండ్‌కు అతీతంగా లేదేమోననిపిస్తుంది.

తల్లిదండ్రుల ఈ స్వభావం ప్రతి ఇంటినీ అధి భౌతికతత్వపు కార్ఖానాగా మార్చివేసింది. ప్రతి తల్లీ, ప్రతి తండ్రీ తెలిసో తెలీకో తమ పిల్లలను పదార్థ పూజారులుగా మార్చటానికి పోటీపడుతున్నారు. ఇదంతా చేస్తూ కూడా తమ పిల్లలు ధార్మికంగా సుశిక్షితులై, స్వర్గానికి అర్హత సంపాదించాలని వారు కాంక్షిస్తున్నారు.

ఇది వట్టి భ్రమ మాత్రమే. ఉపమానపు భాషలో చెప్పాలంటే

ఇది 'ఏనుగు తోకకు గాలిపటం కట్టడం' వంటిదే. నేటి తల్లిదండ్రులు ఒకవైపు తమ పిల్లల్ని 'భౌతిక ఏనుగులు'గా తయారుచేస్తూనే మరోవైపు ఆ ఏనుగు తోకకు ధార్మిక గాలిపటం కట్టాలని కోరుతున్నారు. కాని ఈ గాలిపటం ఉంటుందా? ఏనుగు తోకను జాడించగానే, దారం తెగి, గాలిపటం గాల్లో ఎగిరిపోతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ధార్మికులుగా మలచాలనుకుంటే దానికి వారు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. లేదనుకుంటే ఇలాంటి వంచనాపూరిత మాటలు అనటం మానుకోవాలి.

## 34. అతి గారాబం అసలుకే నష్టం

అమ్మాయి అత్తవారింటికి వెళ్ళాక ఎలాగూ పనులు చేయక తప్పదు. కాబట్టి ఇంట్లో ఉన్నన్నాళ్ళయినా ఏ పనీ పాటా లేకుండా హాయిగా ఉండనివ్వండి అన్నది తల్లిదండ్రుల ధోరణి అయి ఉంటుంది. కాని పుట్టింట్లో పని చేయని పిల్ల అత్తవారింట్లో మాత్రం ఎలా చేస్తుంది? పని చేయటం చేతనైతేకదా! కాబట్టి తల్లిదండ్రుల ఈ ధోరణి మితిమీరిన గారాబానికి మచ్చుతునక. అది నిజమయిన ప్రేమకు ప్రతీక కాదు.

అమ్మాయి పుట్టిన రోజు నుండే ఆమె పెళ్లి కోసం సారె (పెళ్ళి సామాగ్రి) తయారుచేసే తల్లిదండ్రులను నేను చూశాను. ఇది వట్టి అవివేకం. ఈ సారె అమ్మాయి దాంపత్య జీవితానికి అంతగా ఉపయోగపడదని అనుభవపూర్వకంగా తెలుస్తోంది. 'సారె' ఒక తాత్కాలిక ప్రదర్శనే. ఆమె జీవితాన్ని తీర్చిదిద్దటానికి అది ఏ విధంగానూ ఉపయోగపడదు. తీర్చిదిద్దటం అనేది నిరంతర సాధనతో ముడిపడి ఉంది, ప్రదర్శనా వస్తువులతో కాదు.

తల్లిదండ్రుల అసలు పని వరకట్నాన్ని, వివాహ సామాగ్రిని తయారు చేయటం కాదు. పైగా వారు తమ అమ్మాయిని తయారు చేయాలి. ఆమెకు మంచి విద్యాబుద్ధులు నేర్పాలి. సంస్కారం నేర్పాలి. సంసార లక్షణం ఎరుకపరచాలి. అణుకువను, వినయాన్ని నూరిపోయాలి.

అతి గారాబం (Pampering) ఒక సంస్కృతికి మారుపేరు. ప్రతి విషయంలో అతి వ్యక్తమవుతూ ఉంటుంది. ఉదాహరణకు : పిల్లవాడు కోరిందల్లా తెచ్చివ్వటం, పిల్లవాడు ఏ తప్పుచేసినా 'పాపం పసివాడు కదా!' అంటూ వదలిపెట్టడం, తమ పిల్లలను వట్టి అమాయకులని తలపోయటం, ప్రతి విషయంలోనూ తప్పు ఇతరులపై నెట్టడం, చిరుతిళ్ళు విషయంలో పిల్లలు ఏది అడిగినా కొనిపెట్టడం, ఆఖరికి వారి ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకపోవటం, పిల్లల చేత పని చేయించకపోవటం, తప్పయినా ఒప్పయినా మా పిల్లలు మా ఇష్టం అని అనటం, జీవన పోరాటానికి పిల్లలను ఆమడ దూరాన ఉంచటం, వారు అతి నిద్రాలోలురుగా మారినా మందలించక పోవటం, ఫ్యాషన్ పేరిట వారు కోరిందల్లా కొని ఇవ్వటం, పసితనం నుండే వారిని ఫ్యాషన్‌కు బానిసలుగా మార్చటం - ఇత్యాదివన్నీ పిల్లల్ని పనికిమాలిన వారుగా తయారుచేస్తాయి.

## 35. ఒక సంఘటన

ఒకరోజు భారతదేశంలోని ఒక పట్టణం నుండి ఫోన్ వచ్చింది. ఒక ముస్లిం మహిళ చేసిన ఫోన్ అది. నా చెల్లికి - ఆమె భర్తగారికి

మధ్య వివాహానంతరం విభేదాలు వచ్చాయి. ఎంత ప్రయత్నించినా వారి మధ్య రాజీ కుదరలేదు. ఆఖరికి వ్యవహారం విడాకుల దాకా వచ్చింది. ఈ రోజు సాయంత్రం విడాకుల పత్రంపై సంతకాలు చేయబోతోంది మా చెల్లి. విడాకుల తరువాత మా చెల్లి జీవితం బాగుపడాలని తమరు ప్రార్థించండి అని చెప్పిందామె.

"ఒకసారి నాతో మాట్లాడమని మీ చెల్లికి చెప్పు" అన్నాన్నేను. ఆ తరువాత ఆమె చెల్లి టెలిఫోన్‌లో నన్ను సంప్రదించింది. ఇంతకీ మీ ఇద్దరి మధ్య ఉన్న విభేదాలేమిటి? అనడిగాను. ఆమె వివరంగా చెప్పింది. చూడమ్మా! నువ్వు చెప్పేదంతా నిజమైతే ఇది సమస్యే కాదు. ఇదంతా నీ మనసులో గూడుకట్టుకున్న ఆత్మ న్యూనతా భావన. కొన్ని విషయాలలో నీవు అనవసరంగా అతి జాగ్రత్తకు పోతున్నావ్. నిన్ను నువ్వు నిగ్రహించుకో. "నేనే ఆయన మాటలకు ఎందుకు లోబడాలి? ఆయన గారు కూడా నేను చెప్పినట్లు వినవచ్చు కదా!" అనే పంతం మానుకో అని ఆమెకు నచ్చజెప్పాను.

కొన్ని సంఘటనలతో సహా నేనామెను సముదాయించాను. జీవితం ద్వైపాక్షిక (Bilateral) ప్రాతిపదికపై సాగదు. అది నిత్యం ఏకపక్ష (Unilateral) ప్రాతిపదికపైన నడుస్తుంది. నువ్వు కూడా దీనికి అతీతం కాదని బోధపరిచాను. దీనిని దివ్య ఖుర్‌ఆన్ 'ఖవ్వామియత్' (అన్‌నిసా – 34) తో పోల్చింది. అంటే ఒక కంపెనీ లేదా ఒక సంస్థలో డైరెక్టర్‌గానీ, బాస్‌గానీ ఉన్నట్లే ఇంట్లో కూడా ఒక వ్యక్తి సంరక్షకుడుగా లేదా బాస్ (Boss)గా ఉండాల్సి వస్తుంది. ఇదొక ప్రకృతి నియమం.

దీని సంబంధం లింగపరమయిన సమానతలతోనో, అసమానతలతోనో లేదు. ఈ నియమానికి కట్టుబడకపోతే కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమయిపోతుంది. 'వ్యవస్థ' లేనంతవరకూ ఏ సంస్థా అభివృద్ధి చెందదు అంటూ ఆమెకు నచ్చజెప్పాను.

ఎట్టకేలకు ఆ అమ్మాయి నా సలహాను శిరసావహించింది. భర్తతో కలిసి ఉండటానికి అంగీకరించింది. తన విడాకుల డిమాందును ఉపసంహరించుకుంటూ, బేషరతుగా భర్తతో కాపురం చేస్తానని చెప్పింది. దీని పరిణామం సకారాత్మక (Positive) రూపంలో ముందుకు వచ్చింది. ఇప్పుడు వారిద్దరూ ఆదర్శ దంపతుల మాదిరిగా ఆనందంగా జీవిస్తున్నారు.

## 36. సమ ఉజ్జీల మధ్య వివాహం

అన్ని విధాలా 'సమం' (కుఫ్వ్)గా ఉన్నవారి మధ్యనే వివాహ సంబంధం కుదరాలని, సమ ఉజ్జీలుగా ఉన్నప్పుడే దంపతుల మధ్య సదవగాహన ఉంటుందని సాధారణంగా అనుకుంటూ ఉంటారు. సామాజికంగా, ఆర్థికంగా రెండు పక్షాల వారు సమానంగా లేకుంటే భార్యాభర్తలకు ఇబ్బందులు తప్పవని కూడా అంటుంటారు. కాని ఇదొక 'కల్పన' మాత్రమే. ఫలితాలపై దృష్టిని సారిస్తే సమ ఉజ్జీలనబడే దంపతుల మధ్య కూడా లెక్కకు మించిన సమస్యలు తలెత్తినాయి. సుఖ సంసారం కోసం కావలసింది సమత్వం (కుఫ్వ్) కాదు, కాపురం చేసే కళ. (కాపురం చేసే దాని 'కళ' కాలిగోట దగ్గరే తెలుస్తుంది అన్నది మన తెలుగునాట లోకోక్తి – అనువాదకుడు)

దంపతుల్లో ఒకరికి పాశ్చాత్య భావాలుంటే మరొకరికి ప్రాచ్య భావాలున్నాయనో, ఒకరు ధనికులైతే ఇంకొకరు పేదవారనో, ఒకరు పల్లెటూరివారైతే మరొకరు పట్నవాసి అనో, ఒకరు అందమైన వారైతే మరొకరు అందవికారమనో, ఒకరు ఎర్రగా బుర్రగా ఉంటే మరొకరు నల్లగా ఉన్నారనో, ఒకరు వయస్సు ఎక్కువగా ఉంటే ఇంకొకరు తక్కువ వయస్కులనో - ఇలా ఎన్నో విధాలుగా అసమానతను అంటగడు తుంటారు. ఈడూ జోడూ కుదరలేదని తెగ బాధపడిపోతుంటారు.

ఇదంతా అసంబద్ధమైన కల్పన. ఇంటి పరిస్థితి ఒక సంపూర్ణ సంస్థ (Institute) వంటిదన్న విషయం వాస్తవం. ఒక సాధారణ సంస్థ మాదిరిగా గృహ సంస్థకు కూడా కొన్ని విభాగాలు ఉంటాయి. నలుగురూ చెప్పుకునే ఈ 'అసమానతలను' మేనేజ్ (Manage) చేసే అత్యంత సులువైన పద్ధతులున్నాయి. వాటిలో ఒకటేమంటే ఆలుమగలిద్దరూ కార్య విభజన (Division of Work) సూత్రాన్ని పాటించాలి. వారు తమ తమ సామర్థ్యాన్ని, తెలివితేటలను, అభిరుచిని బట్టి ఒక కార్య విభాగాన్ని ఎంపిక చేసుకోవాలి. తమ కార్య దక్షతను బట్టి దానిని స్వేచ్ఛగా నిర్వహించాలి.

ఈ కార్య విభజన సూత్రం సక్సెస్ కొరకు వారు ఒక షరతుకు కట్టుబడాలి. అదేమంటే వారు తమ తమ కార్యపరిధిలోనే ఉండాలి. రెండో వాని కార్య విభాగంలో అనవసర జోక్యం చేసుకోరాదు. సమ ఉజ్జీలు కాదని అనుకున్నవారి దంపతుల మధ్య ఈ రకమయిన కార్య విభజన జరిగితే ఏ ఇబ్బందీ ఉండదు.

## 37. ఉమ్మడి కుటుంబం

పెళ్ళి కాగానే కొత్త దంపతులు ఉమ్మడి కుటుంబంలో ఉండాలా? లేక వేరుగా కొత్త కాపురం పెట్టాలా? అనే సమస్య ముందుకు వస్తూ ఉంటుంది. ఇదేదో షరీయత్ పరమైన సమస్య కానేకాదు. రెండు పద్ధతులూ సమ్మతమే. కాని నా అనుభవంలోనికి వచ్చిన పలు విషయాల దృష్ట్యా నేనెప్పుడూ ఉమ్మడి కుటుంబానికే ప్రాముఖ్యం ఇస్తాను. దంపతులు గనక విజ్ఞులై ఉంటే వారికి ఉమ్మడి కుటుంబం సర్వవిధాలా శ్రేయస్కరమై ఉంటుంది.

ప్రతి ఇంటికీ ఎన్నో అవసరాలుంటాయి. విజయవంతమైన జీవిత నిర్మాణం కొరకు నిత్యం వివిధ అవసరాలను తీర్చవలసి ఉంటుంది. ఈ కోణం నుంచి చూసినపుడు వేరుగా కాపురం చేసే వారికన్నా ఉమ్మడి కుటుంబంలో ఉన్నవారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతారు. వేరే కుంపటి పెట్టినవారు మొదట్లో ఇద్దరే ఉంటారు. ఆ తరువాత పిల్లలు వచ్చి చేర్తారు. దీనికి భిన్నంగా ఉమ్మడి కుటుంబంలో అనేకమంది స్త్రీ పురుషులుంటారు. సహజంగానే వారు వేర్వేరు నైపుణ్యాలు గల వారై ఉంటారు. ఇది జాయింట్ ఫ్యామిలీకి ఎంతగానో ఉపకరిస్తుంది. దీనివల్ల కుటుంబంలోని ప్రతి వ్యక్తీ అన్ని పనుల్ని చేయాల్సిన అవసరం ఉండదు. పరస్పర సహకారంతో, సలహాలతో అన్ని పనులూ సకాలంలో అయిపోతాయి.

ఉమ్మడి కుటుంబ పద్ధతి ఫలితం రీత్యా ఎంతో ఉపయుక్తమైనది. అయితే దానికొక మూల్యం చెల్లించటం అవశ్యం. అదేమంటే కుటుంబ సభ్యుల్లో కనీసం కొందరయినా వెనక్కి తగ్గే స్ఫూర్తి (Receding Spirit) ని పుణికిపుచ్చుకోవాలి. అంటే ఎప్పుడు, ఏ వివాదాస్పద విషయం

తలెత్తినా తాము ఒక అడుగు వెనక్కి తగ్గాలి. పోటాపోటీగా వ్యవహరించకూడదు. ఉమ్మడి కుటుంబ విజయం వెనుక ఉన్న ఏకైక షరతు ఇదే. ఈ షరతుకు కట్టుబడి ఉండలేనివారు, పెళ్ళి కాగానే వేరుగా పోయి కొత్త కాపురం పెట్టుకోవచ్చు.

జీవితంలో ప్రతి వ్యక్తీ రెండింటిలో ఏదో ఒక త్యాగం చేయాల్సి ఉంటుంది. పొందబోయే లాభం కోసం అతను తన అహాన్ని (Ego) అయినా అణచుకోవాలి. లేదా తన అహం (అభిజాత్యం) కోసం లాభాన్నయినా వదలుకోవాలి. ఏ వ్యక్తికయినా ఏక కాలంలో రెండు వస్తువులూ దక్కవు.

## 38. అత్తా కోడళ్ళ సమస్య

ఇది ప్రతి ఇంటా ఉండేదే. కాని ఇదొక వాస్తవిక సమస్య కాదు. ఇదంతా అసహజమయిన భావాలు భావనల వల్ల ఉత్పన్నమవుతుంది. మానసికమయిన సమస్య సాధారణంగా ఆలోచించే స్థాయినిబట్టి ఉంటుంది. ఆలోచన ద్వారానే దీనిని అవలీలగా పరిష్కరించవచ్చు.

ఉదాహరణకు : ఒక ఇల్లుంది. ఆ ఇంటి వరండాలో ఒక మంచం ఉంది. ఆ మంచంపై అత్తగారు ఆసీనులై ఉన్నారు. ఇదే సమయంలో ఆమె కూతురు వచ్చి ఆ మంచంపై తల్లి ప్రక్కనే పడుకుంటే ఏ సమస్యా ఉండదు. పైగా ఆప్యాయతతో కూతురు తల నిమురుతుంది. ఆ యమ్మ! కాని అదే మంచంపై – అత్తగారు కూర్చుని ఉండగా – కోడలు వచ్చి పడుకుంటేనే 'సమస్య' మొదలవుతుంది. ఈ కోడలు

పిల్లకు బొత్తిగా సంస్కారమే లేదని, తల్లిదండ్రులు ఆమెకు మంచి మర్యాద నేర్పలేదని కామెంట్స్ చేస్తుంది అత్తగారు.

పరిస్థితుల ఈ స్వరూపానికి అత్తాకోడళ్ళిద్దరూ బాధ్యులే. అత్త తన కోడల్ని కూతురుగా చూసుకుంటే, కోడలు తన అత్తను తల్లిగా భావిస్తే అసలీ సమస్యే ఉండదు. తల్లీకూతుళ్ళ మాదిరిగానే అత్తాకోడళ్ళు కూడా ఎంచక్కా సంతోషంగా గడపవచ్చు.

ఇది ప్రకృతి నియమించిన వ్యవస్థ. ప్రతి కూతురూ ఒకింటి కోడలై ఉండవలసివస్తుంది. ప్రతి తల్లీ అత్తగారి పాత్రను పోషించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది సృష్టికర్త నిర్మించిన ప్రాకృతిక వ్యవస్థ. ప్రతి స్త్రీ, ప్రతి కూతురూ ఈ వ్యవస్థతో సమన్వయం చెందవలసిందే. ఈ వ్యవస్థతో సమరసం చెందని స్త్రీ ఒక విధంగా తన సృష్టికర్తను ఎదిరించినట్లే.

## 39. స్త్రీ కీలక పాత్ర

"ప్రతి గొప్ప కార్యం ఆరంభంలో ఒక స్త్రీ ఉంటుంది" అనేది ఆంగ్ల లోకోక్తి –

There is a woman at the beginning of all great things

దీనికి ప్రబల తార్కాణం విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ (మరణం : 1931) తల్లి నాన్సీ ఎడిసన్ (Nancy Elliott Edison), ఆమె 1871లో మరణించింది. ఆమె ఒక స్కూల్ టీచర్. మామూలు టీచర్ కాదు, శాస్త్రవేత్తల జాబితాలో థామస్ ఎడిసన్ అనే మరో వ్యక్తి పేరును చేర్చిన టీచర్. ఈ శాస్త్రవేత్తల వేయికన్నా ఎక్కువ ఆవిష్కరణలే చేశాడు.

దీని వెనుక ఓ గొప్ప చరిత్ర ఉంది. ఎడిసన్‌కి బాల్యం నుండే ఓ లోపం ఉండేది. అతని వినికిడి శక్తి చాలా తక్కువ. అందువల్ల అతని స్కూలు చదువు కూడా పూర్తి కాలేదు. కాని అతను ఒక చదువురాని వాడుగా మిగిలిపోవటం నాన్సీ ఎడిసన్‌కి సుతరామూ సహించలేదు. అతనికి చదువులు చెప్పే బాధ్యతను స్వయంగా స్వీకరించింది. తన ఇల్లునే బడిగా మార్చేసింది. తత్ఫలితంగా ఎడిసన్ స్కూలుకు వెళ్ళకపోయినప్పటికీ ఒక విద్యావంతుడుగా తీర్చిదిద్దబడ్డాడు.

ఎడిసన్ తన జీవిత కాలంలో తనను తీర్చి దిద్దిన తల్లిపాత్రను శ్లాఘిస్తూ ఇలా అన్నాడు :

She instilled in me the love
and the purpose of learning

"ఆమె నాలోన చదువు ద్వారా ప్రేమను, విద్యార్జనా ఉద్దేశ్యాన్ని నూరిపోసింది."

ఇలాంటి గొప్ప పాత్రను ప్రతి స్త్రీ పోషించగలదు. ప్రతి స్త్రీ తన సృష్టికర్త తరఫున ఈ రకమయిన పాత్రను పోషించే సంపూర్ణ ప్రతిభతో పాటే సృష్టించబడుతుంది. మానవ నిర్మాణంలో ప్రతి స్త్రీ ఓ గొప్ప భూమికను నిర్వర్తించగలదు. కాకపోతే ఆమె తనలోని దైవ ప్రసాదిత శక్తియుక్తులను తెలుసుకోవాలి. తరువాత వజ్ర సంకల్పంతో వాటిని వినియోగంలోకి తీసుకురావాలి. అయితే ఇలాంటి పాత్రను పోషించటానికి సహనం, స్థయిర్యం, సాహసం అవసరం. ప్రతిభ అనేది సృష్టికర్త తరఫున లభిస్తుంది. కాని సహస స్థయిర్యాల మూల్యం ప్రతి ఒక్కరూ తమ తరఫున ఇవ్వాల్సి ఉంటుంది. ఏ స్త్రీ ఈ మూల్యాన్ని చెల్లించినా ఆమె థామస్ ఎడిసన్ తల్లి మాదిరిగానే ఓ ఉన్నత నిర్మాణాత్మక పాత్రను పోషించగలుగుతుంది.

## 40. ఒక భార్యా? బహు భార్యలా?

దివ్య ఖుర్‌ఆన్‌లోని 4వ అధ్యాయంలో ఒక పురుషుడు నలుగురు స్త్రీలను వివాహమాడేందుకు అనుమతి ఇవ్వబడింది (అన్ నిసా : 4). దీని అర్థం నాలుగు పెళ్ళిళ్ళు చేసుకునేందుకు విచ్చలవిడిగా అనుమతి ఇవ్వబడిందని ఎంతమాత్రం కాదు. సాధారణంగా ఒక మగవాడు ఒక భార్యతోనే సరిపెట్టుకోవాలని ఆదేశించబడింది. కాని నిజంగా ఏదైనా అలాంటి అవసరం ఏర్పడితే అట్టి పరిస్థితిలో మనిషి ఒకటికన్నా ఎక్కువ వివాహాలు చేసుకోగలడు. అంటే రెండు లేక మూడు లేక నాలుగు.

ఈ అవసరం ఎప్పుడు ఏర్పడుతుంది? ఏదైనా ఒక జాతీయ విపత్తు వచ్చిపడినప్పుడు సమాజంలో స్త్రీల సంఖ్య పురుషులకన్నా అధికంగా (Surplus) ఉంటుంది. పురుషులు స్త్రీల కంటే తక్కువ సంఖ్యలో ఉంటారు. ఈ నిష్పత్తి దెబ్బతిన్నప్పుడు ఏక పత్నీ వ్రతాన్ని పాటిస్తే సమాజంలో ఎంతోమంది స్త్రీలు పెళ్ళి కాకుండానే ఉండిపోతారు.

ఏ సమాజంలోనయినా స్త్రీలు పురుషుల కన్నా అధికంగా ఉన్నప్పుడు ఒక సంక్లిష్ట పరిస్థితి ఎదురవుతుంది. అప్పుడు ఎంపిక (Choice) ఒక పెళ్ళికి – అనేక పెళ్ళిళ్ళకు మధ్య ఉండదు. అప్పుడు ఎంపిక ఒక పెళ్ళికి – లైంగిక విశృంఖలత్వానికి మధ్య ఉంటుంది. సమాజాన్ని లైంగిక విశృంఖలత్వం (Sexual Anarchy) నుండి కాపాడటానికి బహుభార్యాత్వాన్ని (Polygamy) అవలంభించటం కన్నా

మార్గాంతరం ఉండదు. అంటే అలాంటి సమయంలో ఒక పురుషుడికి ఒకటికన్నా ఎక్కువ వివాహాలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చితీరాలి.

వాస్తవానికి వివాహం (నికాహ్) సహజ పద్ధతి ఒక పురుషుడికి ఒక స్త్రీయే. స్త్రీలో సహజంగా తన సవతి (Second Wife) పట్ల వ్యతిరేక భావన ఉంటుంది. ఏక పత్నీ వ్రతమే సహజమయిందనటానికి ఈ ఒక్క విషయం చాలు. బహు భార్యాత్వం (Polygamy) విధానం వినాయింపుతో కూడుకున్నది; అసాధారణ స్థితిలో అవలంభించబడేది. అది అవసరాన్ని బట్టి (Law of Necessity) అంగీకరించబడింది. ఈ రకమయిన ఎక్సెప్షనల్ చట్టం జీవితపు అన్ని వ్యవహారాలకూ వర్తిస్తుంది. అయితే ఎక్సెప్షనల్ చట్టం ఎక్సెప్షనల్ చట్టమే. దానికి సాధారణ చట్ట స్థాయి ఇవ్వబడదు.

# MAULANA WAHIDUDDIN KHAN

## English Books Free Download

CPS INTERNATIONAL

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: WWW.CPSGLOBAL.ORG

CONTACT US AT: INFO@GLOBAL.ORG

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTES OF GOD
4. MAN AND GOD
5. REMEMBERANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION (IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FOR PURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMED: THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMAD POCKET GUIDE

## REDISCOVER ISLAM

Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN: A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOR OF THE MODERN AGE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICAL INTERPRETATION OF ISLAM
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN IN ISLAMIC SHARIAH
3. THE SECRET OF A SUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE HUMAN CIVILIZATION
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC MISSION IN MODERN TIMES
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF THE MUSLIM UMMAH
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

### God-Centered Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER EXIST?
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

### God-Centered Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM AND ITS SOLUTION
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

### God-Centered Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE WARNING
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ: THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

spiritofislam.co.in cpsglobal.org goodwordbooks.com

**Goodword Quran App**



Download the free app and access the complete text and audio of the Quran in numerous languages.

Inspire yourself with daily quotes, articles, videos and audios anywhere.

Share Quran passages on social media, as texts, or via email.

App Store Google Play



To inspire yourself with spiritual content, please visit:

mwk.is
mariakhan.in
goodword.net
cpsglobal.org
quranonline.org


Goodword Books
1, Nizamuddin West Market, New Delhi - 110 013
Tel. +9111-41827083
Mob. +91-8588822672
email : info@goodwordbooks.com
www.goodwordbooks.com
www.mwkhan.com


**Contact : 9394003049, 9573522690**


This pamphlet is copyright free. Goodword gives permision to translate or publish this pamphlet into any language.

# కుటుంబ జీవితం

## (విజయ రహస్యం)

ప్రతి ఇల్లూ సమాజంలోని ఒక యూనిట్ అయి ఉంటుంది. అనేక ఇండ్లు కలిస్తే ఒక సమాజం రూపొందుతుంది. సమాజంలోని ప్రతి ఏకాంతం చక్కబడితేనే సమాజమంతా చక్కదిద్దబడుతుంది. సమాజంలోని యూనిట్లు గనక విచ్ఛిన్నతకు గురైతే సమాజం కూడా ఒక విచ్ఛిన్నకర సమాజంగా తయారవుతుంది. ఈ విధంగా చూసినపుడు ప్రతి కుటుంబంపై దీని బాధ్యత సమానంగా ఉంటుంది. ప్రతి కుటుంబీకులు తమ కుటుంబంలోని వ్యక్తులను తీర్చిదిద్దాలి. వారికి మంచి శిక్షణ ఇవ్వాలి. వారు తమ సభ్యుల్లోని చెడును తొలగించి, వారిలో మంచిని పెంపొందించాలి. తమ కుటుంబాన్ని మంచి కుటుంబంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఆ ఇంటి స్త్రీ పురుషులందరిపై ఉంది – తద్వారానే వారి సంఘటిత కృషి ద్వారా ఒక సత్సమాజం ఉనికిలోకి వస్తుంది.



**GOODWORD**
info@goodwordbooks.com
www.goodwordbooks.com